


# నేటిధాత్రి ®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

మంగళవారం 07-07-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 89 రూ॥ 6.00







# గేరు మార్చిన కారు!

## దూసుకుపోతున్న హరీష్, కేటీఆర్



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

- ప్రజాక్షేత్రం లోనే నిత్యం వుంటున్నారు.
- అయితే ప్రజల్లో, లేకుంటే కార్యకర్తలతో మమేకమౌతున్నారు.
- కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతున్నారు.
- ప్రభుత్వానికి ఊపిరి ఆడకుండా చేస్తున్నారు.
- రైతు సమస్యలపై నిత్యం మాట్లాడుతున్నారు.
- కేసీఆర్ హయాంలో రైతులకు జరిగిన మేలు తెలియజేస్తున్నారు.
- 79 వేల కోట్ల రైతు బంధు గురించి వివరిస్తున్నారు.
- 29 వేల కోట్ల రైతు రుణ మాఫీ గురించి జ్ఞపకం చేస్తున్నారు.




- లక్షా ఎనభై వేల కోట్ల ప్రాజెక్టుల వివరాలు చెబుతున్నారు.
- కాళేశ్వరం గొప్ప దనం వివరిస్తున్నారు.
- నాయకులు కార్యకర్తల వద్దకు చేరుకొని సమస్యలు కూడా వింటున్నారు.
- ఈ సారి కార్యకర్తలకు సమయం కేటాయిస్తామని మాట ఇస్తున్నారు.
- ఎక్కడిక్కడ యువతతో మమేకమౌతున్నారు.
- కాలేజీ స్టూడెంట్స్ ను కలుస్తున్నారు.
- పార్టీ నిధులనుంచి విద్యార్థులను ఆదుకునే ప్రయత్నం చేస్తున్నారు.





















## యూత్ లో బీఆర్ఎస్ కు వున్న క్రేజ్ ను తెలుసుకుంటున్నారు

హైదరాబాద్, నేటిధాత్రి: కృష్ణార్జునులు కలిసిన తర్వాత కురుక్షేత్రమైనా, రాజకీయ రణక్షేత్రమైనా సరే గెలవాల్సిందే. గెలిచి తీరాల్సిందే..ప్రత్యర్థులు ఓడిపోవాల్సిందే. అధర్మం ఆమడ దూరం పారిపోవాల్సిందే. ధర్మం గెలిచి జెండా ఎగుర వేయాల్సిందే..ఈ మాటలు అంటున్నది ఎవరో కాదు. సాక్ష్యాత్తుల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ ప్రజలు. ఎదురులేకుండా బిఆర్ఎస్ దూసుకుపోవాల్సిందే. కారు గేర్చు మార్చుకొని టాప్ గేర్‌లో దుమ్ము రేగాల్సిందే. ఇదీ ఇప్పుడు బిఆర్ఎస్‌లో కనిపిస్తున్న హుషారు. రెండున్నరేళ్ల పాటు రేవంత్ సర్కారుకు అవకాశమిచ్చిన ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ రాజకీయ రణకేత్రంలోకి దూకింది. ప్రజలను చైతన్యం చేస్తోంది. ప్రజల పక్షాన పోరాటం మొదలు పెట్టింది. ఎన్నికల హామీలపై పోరు సాగిస్తోంది. ఆరుగ్యారెంటీల అమలు చేసేందుకు రేవంత్ సర్కారుపై ఒత్తిడి తెస్తోంది. ప్రజలను సమాయత్తం చేస్తోంది. కార్యకర్తలకు, నాయకులకు కర్తవ్య బోద చేస్తోంది. అటు కేటీఆర్, ఇటు హరీష్‌రావులు యుద్దానికి సిద్దమయ్యారు. తెలంగాణలోని బిఆర్ఎస్ ఇతర సీనియర్లందరితో కలిసి జిల్లాల పర్యటనలు, సభలు, సమావేశాలు నిన్నటి దాకా నిర్వహించిన ఇద్దరు నేతలు,ఇక ప్రజా క్షేత్రంలోకి వచ్చారు. కాళేశ్వరంపై గురిపెట్టారు. కాళేశ్వం ఎలా ఆగిందో జనానికి చూపిస్తున్నారు. కాళేశ్వరాన్ని కూలేశ్వరం అని రేవంత్‌సర్కారు ఎందుకు పక్కన పెట్టింది? ఎలా పక్కన పెట్టింది? ఇప్పుడు కాళేశ్వరంలో పరిస్థితి ఎలా వుంది. గత ఏడాది రోజుకు 25లక్షల కూసెక్కుల గోదారి జోరును కూడా తట్టుకొని నిలబడిన మేడి గడ్డను పడావు పెట్టిన సంగతి ప్రజలకు తెలియజేస్తున్నారు. కాళేశ్వరం మూలంగా ఇప్పటి దాకా రైతులను ఆదుకుంటున్న భూ గర్భ జలాలు ఇంకిపోయే పరిస్థితి కనిపిస్తోంది. ఎల్‌నినో వచ్చేసింది. జూన్ నెల మొత్తం ఒక్క చినుకు కూడా కురవలేదు. కరువు కోరలు చాచుకొని కవ్విస్తోంది. ఈ దశలో కాళేశ్వరం ఉపయోగంలోకి తీసుకు రాకపోతే, రైతులు తీవ్రంగా నష్టపోతారు. పాడి పంటల తెలంగాణ నేల మళ్లీ అన్నమో రామచంద్రా అనాల్సి వస్తుంది. అరవై ఏళ్లు గోస చూసిన తెలంగాణ ప్రజలు మళ్లీ కరువు బారిన పడకూడదు. కరువు చాయలు తెలంగాణ మీద వాలకూడదు. ఇదీ కేసిఆర్ జీవిత ఆశయం. తెలంగాణలో సూర్య చంద్రులు ఏకమైనా కరువు అనే పదం వినిపించకూడదు. అరవై ఏళ్ల కరువు విలయతాండవం చేసింది. అలాంటి కరువును కూడా కూకటి వేళ్లతో పెకిలించి వేసిన ఘనత కేసిఆర్. కాని కాంగ్రెస్ పాలకులు ప్రజలను బాధపెడుతున్నారా? లేక కాళేశ్వరం పేరు చెప్పి, బిఆర్ఎస్‌ను ఇంకా నిందించాలని చూస్తున్నారా? అన్నది తెలంగాణ ప్రజలకు తెలుసు. పదేళ్లపాటు కరువు లేకుండా కడుపులో పెట్టుకొని రైతులను కేసిఆర్ చూసుకున్నారు. కాళేశ్వరంలో నీళ్లు ఆపితే డ్యామ్ కొట్టుకుపోతుందని ప్రభుత్వం అంటోంది. ఒక్క వారం కాళేశ్వరం మాకు అప్పగించండి. తెలంగాణలో కేసిఆర్ కట్టిన రిజర్వాయర్లు, 46వేల చెరువులు నింపి చూపిస్తామని కేటిఆర్ చాలెంజ్ చేస్తున్నారు. అయినా ప్రభుత్వం ససేమిరా? అంటోంది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎన్‌డిఎస్‌ఏ చెప్పినట్లు తాము నడుచుకుంటున్నామని ప్రభుత్వం అంటోంది. మాకు ఒక్క వారం అప్పగించి చూడండి? అని బిఆర్ఎస్ అంటోంది. అందుకే బిఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాటం మొదలు పెట్టింది. అందులో భాగంగా కేటిఆర్ బృందం కన్నె పల్లి పంప్ హౌజ్‌ను సందరించింది. కన్నెపల్లి పంప్ హౌజ్ వద్ద రోజుకు లక్ష క్యూసెక్కుల నీళ్లు గోదావరిలో పారుతున్నాయి. వాటిని తెలంగాణకు మళ్లించాలని బిఆర్ఎస్ డిమాండ్ చేసింది. తక్షణం కన్నెపల్లి పంప్ హౌజ్ మోటార్లు ఆన్ చేస్తే చాలు. తెలంగాణలోని రిజర్వాయర్లన్నీ నిండుతాయని బిఆర్ఎస్ సూచిస్తోంది. కాని ప్రభుత్వం ససేమిరా అంటోంది. అందుకే బిఆర్ఎస్ ఇక తన రాజకీయ కార్యాచరణ మొదలు పెట్టింది. కాంగ్రెస్ ఫ్రభుత్వం చెబుతున్న అసత్యాలను ఎండగడుతోంది. రెండున్నరేళ్ల కాలంలో తాము రైతులకు అంత చేశాం..ఇంత చేశామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బిఆర్ఎస్ కౌంటర్ ఇస్తోంది. లెక్కలు చెబుతోంది. పదేళ్ల కాలంలో నేరుగా రైతుకు చేసిన మేలు గురించి కేటిఆర్ ప్రజలకు స్పష్టంగా చెప్పారు. ఐదేళ్ల కాలంలో రైతు బంధు సుమారు 79వేల కోట్ల రూపాయలు అందించిన ఘనత కేసిఆర్‌కే దిక్కిందనే విషయం స్పష్టం చేస్తున్నారు. రెండు దఫాలుగా 29వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసిన సంగతి గుర్తు చేస్తున్నారు. మొత్తం అటు కాళేశ్వరం, దాని కింద కాలువలు, రిజర్వాయర్ల నిర్మాణంలో బాగంగా, మిషన్ కాకతీయలో 46 వేల చెరువుల మరమ్మత్తులన్నింటి కోసం లక్షా ఎనభై వేల కోట్లు ఖర్చు చేస్తే, తెలంగాణకు 50లక్షల కోట్ల ఆదాయం సమకూరిందన్న సత్యాన్ని నిరూపిస్తున్నారు. కాళేశ్వరం తెలంగాణకు ఎవరు కాదన్నా, ఎవరు ఔనన్నా కల్పతరువే అని ప్రజలు కూడా చెబుతున్నారు. గోదారి తలాపున పారినా పక్కనే వున్న పొలాలు తడవని రోజులు ప్రజలు చూశారు. బాధలు అనుభవించారు. ఏపికి వెళ్తున్న నీళ్లను చూసి కన్నీళ్లు పెట్టుకున్నారు. ఏపిలో నిండుగా పంటలు పండుతుంటే, తెలంగాణ ఎండిన రోజులు చూశారు.

కాని ఒక్కసారి కాళేశ్వరంపూర్తయిన తర్వాత తెలంగాణ తలరాతే మరిపోయింది. తెలంగాణ రైతుల గోస తీరింది. అటు అదిలాబాద్ నుంచి, ఇటు ఖమ్మం, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల చివరి మడి దాకా నీళ్లు చేరాయి. తెలంగాణ మొత్తంలో కాళేశ్వరం నీళ్లు రాలేదన్న ప్రాంతం లేదు. పాలమూరు రంగారెడ్డి వల్ల ఒక్క మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలోనే లక్షల ఎకరాలు సాగులోకి వచ్చాయి. వలసల జిల్లా పాలమూరులో , పలుగు రాళ్లు మాయమైపోయి, పచ్చని పొలాలు వచ్చాయి. పడిసి పంటలు పండాయి. వలసలు ఆగిపోయాయి. తెలంగాణకే పొరుగు కర్నాటక బార్డర్ నుంచి కూలీలు వచ్చి సాగు పనులు చేసుకొని వెళ్లారు. కటిక దరిద్రం అనుభవించిన పాలమూరు పసిడి పంటలు చూస్తుందని ఎవరూ కలలో కూడా అనుకోలేదు. వసలు ఆగిపోతాయని ఊహించలేదు. దశాబ్దాల పాటు ఊరు వదిలి వెళ్లిపోయిన వాళు తిరిగి వస్తారని ఊహించలేదు. తెలంగాణ వచ్చిన ఏడాదిలోనే వలసలు వెళ్లిన వాళ్లంతా ఊర్లకు చేరారు. ముందు మిషన్ కాకతీయ చూసి సంబరపడ్డారు. చెరువులు నిండుతుంటే గుండెలు నిండినంత సంతోష పడ్డారు. దశాబ్దాలు పనికి రాకుండాపోయిన భూములను తడుపుకున్నారు. నీళ్ల చుక్క రాని బోర్ల నిండా నీళ్లు చూసి ఆనందపడ్డారు. ఉచిత కరంటుతో బావులు, బోర్లను నడుపుకున్నారు. ఎకరాలకు ఎకరాలు తడుపుకున్నారు. ఒకనాడు ఎటు చూసిన బీడులే తప్ప పొలాలు వుండేవి కాదు. కరువు తప్ప కనుచూపు మేర చిన్న మొక్క కనిపించేది కాదు. కాని నేడు ఎటు చూసినా పచ్చని పొలాలే. ఏడాది మూడు పంటలతో పుట్లకు పుట్లు పండుతున్నవే. అందుకే తెలంగాణ రైతులు కేసిఆర్ ఎప్పుడు వస్తాడా? అని ఎదురుచూస్తున్నారు. కేసిఆర్ అన్నీ తయారు చేశారు. వాటిని కూడా సరిగ్గా వినియోగించుకోవడం రాని కాంగ్రెస్ పాలన వద్దని అంటున్నారు. ఈ రెండేళ్లు ఎప్పుడు గడుస్తాయా? అని ఎదురుచూస్తున్నారు. ఒక మనిషి గొప్పదనం అన్నీ సమకూరినప్పుడు గుర్తించరు. తర్వాత బాద పడుతుంటారు. అందుకే కేసిఆర్ గత ఎన్నికల ముందు చెప్పారు. మోస పోతే గోసపడతామని హెచ్చరించారు. అయినా జనం వినలేదు. ఇప్పుడు అనుభవిస్తున్నారు. కేసిఆర్ ప్రజలను కళ్లల్లో పెట్టుకొని చూసుకున్నారు. కాంగ్రెస్ గెలిపించిన ప్రజలను గోస పెడుతున్నారని జనమే అనుకుంటున్నారు. అయినా కేసిఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం విచ్చిన తర్వాత ఒక గొప్ప మాట అన్నారు.ప్రజలు ఆదరించారు. ఆశీర్వదించి గెలిపించారు. ఒక మంచి అవకాశం వచ్చింది. మీరు మాకన్నా గొప్పగా చేయండి. ప్రజల మన్ననలు పొందండి అని కేసిఆర్ చెప్పారు. నిజంగా ఒక నాయకుడు ప్రజల కోణంలో ఇంత ఉదాత్తమైన మాటలు ఎవరూ చెప్పరు. అలా కూడా చెప్పగలిగిన నాయకుడు కేసిఆర్ ఒక్కరే. ఇటీవల తమిళనాడులో గెలిచిన విజయ్‌ను డిఎంకే గద్దెదించాలని చూస్తోంది. కాని కేసిఆర్ తెలంగాణలో కాంగ్రెస్ గెలిచిన తర్వాత మంచిగా పనిచేయండి అని చెప్పారు. అంత గొప్ప నాయకుడిని కాదనుకొని తెలంగాణ మళ్లీ గోస పడుతోంది.



నిష్పక్షపాత వార్తల నిలయం
22ND ANNIVERSARY
నేటిధాత్రి ®
తెలుగు వార్త పత్రిక



మంగళవారం 07-07-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 89 రూ॥ 6.00









చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


- **Pakistan-occupied Kashmir has become a hotbed of perpetual unrest**
- **Movement led by JAAC against economic grievances and 'Punjabization'**
- **Pakistan Army cracking down heavily**
- **India condemns Pakistan's actions**
- **Centre closely monitoring developments in PoJK**
- **POJK residents not yet ready for merger with India**
- **Their struggle is focused on the injustices they face**
- **Retaking POJK is no easy task**
- **CPEC could lead to a direct confrontation with China**
- **Risk of Pakistan ceding Gilgit-Baltistan to China**
- **India preparing for a potential two-front war**

Hyderabad, Netidhathri:
The situation on the ground in Pakistan-occupied Jammu and Kashmir remains extremely tense. Local residents are staging massive protests against the Pakistan Army's crackdown and government policies. Thousands of people have taken to the streets in major cities like Rawalakot and Muzaffarabad to voice their dissent. They are openly chanting slogans declaring that they are not part of Pakistan and demanding autonomy. Not only men, but women and school students are also participating in these protest rallies in large numbers. A 'Chakka Jam' (total shutdown) is underway following a call by the Jammu Kashmir Joint Awami Action Committee (JAAC), with protesters blockading major highways. Due to the lockdown, which has been in effect for over 20 days, stocks of essential medicines in hospitals and medical facilities in maternity clinics have been completely depleted. These protests initially began in opposition to hiked electricity charges, flour shortages, rampant inflation, and the exploitation of local resources. People are staging large-scale protests, led by the Jammu Kashmir Awami Action Committee (JAAC), demanding the revocation of the 12 reserved seats allocated for refugees in the PoJK Assembly. Angered by the Pakistani government's military crackdown, internet shutdowns, and the suspension of essential supplies, protesters are openly warning Pakistani rulers that they do not consider themselves part of Pakistan and—if the situation persists—may be forced to look towards India. The JAAC's official charter does not include a demand for merger with India; therefore, this statement should be viewed merely as a threat. However, amidst the severe crackdown by the Pakistan Army, some local leaders and citizens, out of frustration, are warning that "India is better than Pakistan" and that they might have to turn to India if the current situation continues. Meanwhile, certain internal members of the JAAC and other local groups—such as the Jammu Kashmir Liberation Front (JKLF) and the UKPNP—are advocating for complete independence (Azadi) or autonomy. However, JAK officially seeks only to uphold local rights, transparency, and the territorial integrity of Jammu & Kashmir within the framework of the Pakistani Constitution. Consequently, JAK's immediate goal is to end the economic exploitation and colonial-style military rule imposed by the Pakistani government and to secure full autonomy for the people of POJK.

**Exploitation by Punjabis**

The local population is deeply resentful of "Punjabization," alleging that political and military elites from Pakistan's Punjab region are plundering PoJK's resources while denying priority to the locals. JAK representatives are now openly accusing the Pakistan Army of arming and harboring terrorists along the borders. They are questioning the protection Pakistan extends to organizations like Jaish-e-Mohammed. In essence, a historic grassroots movement is currently underway in PoJK—not merely for economic demands, but for liberation from Pakistan's colonial-style rule and military dictatorship. The Pakistan Army has been targeting JAK leaders and sympathizers, conducting night raids on their homes; over 600 key leaders have been taken into custody.

**Pak Government under Pressure**

The Pakistan government is facing immense pressure due to the intensity of the public movement. While the government is willing to meet certain economic demands under the current circumstances, it refuses to accept political demands. As public protests escalated, the Pakistani federal government previously announced a special package worth Rs 2,300 crore. Through this, the government agreed to partially reduce the prices of wheat flour and electricity charges. The government found itself in a situation where it had no choice but to accept such economic demands, at least temporarily. However, Pakistan is unwilling to accept the most crucial political demands put forward by the Joint Awami Action Committee (JAAC). The JAAC is demanding the abolition of the 12 seats in the PoJK (Pakistan-occupied Jammu and Kashmir) Assembly that are reserved for refugees from the Pakistani mainland. It is through these seats that rulers in Islamabad install a puppet government of their choice in the region; consequently, abolishing these seats would cause Pakistan to completely lose its political grip on PoJK. Recently, the local Supreme Court also ruled that these 12 seats enjoy constitutional protection, making their removal impossible. Furthermore, the Pakistan government refuses to curtail the special powers enjoyed by the Pakistani military and bureaucracy.

**India's Stance**

While reiterating that POJK is legally an integral and inseparable part of India, India has strongly condemned the military repression being perpetrated by the Pakistan government in the region. India has strongly condemned the firing and brutal lathi-charges by the Pakistan Army and Rangers against protesters in areas like Rawalakot. According to MEA spokesperson Randhir Jaiswal, India has demanded that the international community hold Pakistan accountable for the government's barbaric actions, such as killing protesters, imposing internet blackouts, and suspending essential services. India has categorically rejected Pakistan's allegations of Indian involvement in this movement. India clarified that the uprising in PoJK is the result of genuine public anger stemming from decades of economic exploitation, the denial of fundamental rights, and administrative oppression akin to colonial rule. India is closely monitoring the unfolding situation; however, instead of direct intervention on the ground, it is employing a strategy of political and diplomatic pressure to expose Pakistan's policies regarding terrorism and its internal vulnerabilities to the world.

**Merger with India is not Easy**

Prominent figures, such as Defence Minister Rajnath Singh, have previously stated that a situation may arise in the future where the people of POJK (Pakistan-occupied Jammu and Kashmir) themselves voluntarily seek a merger with India. However, under international laws and United Nations resolutions, the direct merger of a region into another country is not a simple process. Pakistan's military control and geopolitical strategies serve as major obstacles to this. While the current movement is a fierce internal rebellion against the oppression by Pakistan's rulers, significant geopolitical and diplomatic shifts would need to occur for it to lead directly to a merger with India.

**Geographical and Economic Challenges of a Merger**

If Pakistan-occupied Jammu and Kashmir were to merge with India—while undoubtedly a historic achievement—the country would face severe economic, security, and geopolitical challenges. Pakistan has undertaken virtually no development in POJK over the decades; India would need to spend vast sums—running into lakhs of crores of rupees—to build roads, hospitals, schools, and industries there. Integrating the people of POJK—currently grappling with severe inflation—into the Indian economic mainstream and providing them with employment would place an immense burden on the Indian budget. Furthermore, the Pakistan Army has operated numerous terrorist camps in POJK for decades. Eliminating locally entrenched terror sympathizers and sleeper cells poses a massive challenge for the Indian Army and intelligence agencies. If radical elements from POJK infiltrate the Kashmir Valley, there is a risk of renewed law-and-order issues.

**Confrontation with China**

The CPEC project—worth hundreds of billions of dollars—passes directly through PoJK (Gilgit-Baltistan). If POJK were to merge with India, it would create a situation of direct confrontation with China; China would likely exert pressure on India to safeguard its investments. Pakistan would never accept such a merger. This could lead to a full-scale war between the two nuclear-armed nations or result in persistent ceasefire violations along the border. Due to propaganda disseminated through Pakistan's education system, two or three generations of people in POJK have grown up harboring anti-India sentiments. Changing their mindset and winning their trust would be a time-consuming process. If the population of POJK were to become part of India, political equations—along with the delimitation of Jammu and Kashmir Assembly constituencies—would undergo a complete transformation. This could spark new controversies in local politics. Furthermore, restoring the properties of—and granting new land rights to—the lakhs of Hindu and Sikh refugees who migrated from POJK to Indian Kashmir in 1947 to escape persecution would entail complex legal challenges. Despite India's strong political resolve to reclaim POJK, establishing peace and stability in the region following its integration would pose a massive challenge for the country for at least a decade. The Indian government would need to undertake extremely rigorous and strategic legal and military measures to restore law and order. The Indian Army would need to secure full control over the China-Pakistan Economic Corridor (CPEC) passing through Gilgit-Baltistan. Establishing permanent military bases there is essential to strategically counter China. Content fostering hatred towards India in Pakistani textbooks must be removed, and India's National Education Policy (NEP) implemented. The entire process could take up to a decade following the integration.

**The Future of CPEC**

India has consistently maintained that the CPEC project violates its sovereignty and territorial integrity. Following the integration of POJK, this project would effectively become an illegal construction. India could initiate legal action against Chinese companies through international courts for illegally constructing infrastructure on Indian Territory without its consent. The sole road link (the Karakoram Highway) connecting the Chinese city of Kashgar to Pakistan's Gwadar Port passes through Gilgit-Baltistan. If this region were to come under Indian control, the direct overland route between China and Pakistan would be completely severed. India would gain control over this corridor—which China built to transport goods to the Middle East and Africa at a lower cost—thereby halting the flow of Chinese cargo entirely. China had chosen CPEC as an alternative to relying on the Strait of Malacca for its oil imports; should India take possession of POJK, this major strategic alternative would be rendered useless. Furthermore, the massive dams (such as the Diamer-Bhasha Dam), roads, railway lines, and optical fiber networks constructed by China would all come under the direct control of the Indian Army. The billions of dollars China has invested in CPEC would go to waste. China would not tolerate this at all. To safeguard its project, China is likely to join hands with Pakistan to increase military pressure on India. There is a growing risk of a direct confrontation between the Chinese military (PLA) and the Indian Army along the borders of Ladakh and Gilgit. The CPEC project is not merely an economic venture for China; it is a geopolitical strategy to assert its dominance in Asia. If PoJK were to be integrated into India, China's "One Belt One Road" dream would be completely shattered.

**A Risky Strategy**

Due to geopolitical factors, India forcibly seizing PoJK from Pakistan through military action would be a highly complex and dangerous strategy. If India attempted to capture POJK by force, the conflict could escalate into a full-scale conventional war and potentially lead to a nuclear confrontation. It is precisely because of this threat that India exercises strategic restraint rather than resorting to direct military action. If India were to attack POJK, China would stand by Pakistan to protect its own interests. This would force India to fight a war on two fronts simultaneously—against both Pakistan and China—resulting in severe consequences for India. Furthermore, a forced occupation by India would trigger strong opposition from the international community, particularly from the United States and European nations. There is a risk that India could face international economic sanctions—similar to those imposed on Russia—which would damage its economy. India enjoys a strong global reputation as a responsible, peace-loving democracy; forcibly occupying another nation's territory (even if that territory legally belongs to India but is currently under Pakistan's control) would tarnish this image. Against this backdrop, India is pursuing an alternative strategy: leveraging the severe economic crisis in Pakistan and the public uprisings within POJK (Pakistan-occupied Jammu and Kashmir) to create diplomatic pressure that could lead the region to break away from Pakistan on its own. India aims to reclaim POJK —either through international pressure or negotiations—once it has fully emerged as a global economic and military superpower.

**The Threat from China**

Just as it took over the Hambantota Port in Sri Lanka, China is pressuring Pakistan to hand over the Gilgit-Baltistan region—the gateway to the China-Pakistan Economic Corridor (CPEC)—on a long-term lease or bring it entirely under its control in exchange for un-payable debts. If Pakistan fails to repay its debts and yields to Chinese pressure, the Chinese military could permanently station itself directly along the Indian border, replacing Pakistan. To counter this, India would need to undertake significant diplomatic and military measures on the international stage. China's People's Liberation Army (PLA) would likely construct permanent military and air bases in the region to safeguard its investments. China would provide funding to the Pakistani military, which has been weakened by economic collapse; in return, there is a risk that the Chinese military could assume responsibility for defending or overseeing the border with India (the Line of Control). Consequently, India might find itself confronting the Chinese military directly at the border instead of Pakistan. China is pursuing a strategy to encircle India, extending from Ladakh to Gilgit. Furthermore, China would likely transform Gwadar Port—the terminus of the CPEC on the Arabian Sea—into its own dedicated naval base. This would enable China to monitor the Indian Navy in the Indian Ocean and strategically contain India via maritime routes. If an internal crisis were to erupt in POJK and the people sought a merger with India, China would likely use its veto power in the UN Security Council (UNSC) to block any resolutions unfavorable to India. China would insist on internationalizing the Kashmir dispute and maintaining the status quo. Should Pakistan descend into civil war, the CPEC project would face the risk of total closure. In such a scenario, China would likely pivot its 'One Belt One Road' ambitions toward alternative transport routes (Plan B) passing through Central Asian nations and Iran. Ultimately, while Pakistan's collapse would represent an economic loss for China, Beijing would likely attempt to turn the situation to its advantage—using it to undermine India geopolitically and gain direct control over POJK.

**India's Strategies**

India is formulating highly strategic defense and diplomatic plans to counter the strategies of the China-Pakistan alliance, particularly regarding the challenges posed by their joint presence in the PoJK and Gilgit-Baltistan regions. The Indian Armed Forces are being modernized to simultaneously confront two adversaries across the expanse from Ladakh (China border) to Jammu & Kashmir (Pakistan border). Additional military divisions have been deployed along the borders. To counter Chinese military movements along the Gilgit-Baltistan and Ladakh borders, India is rapidly constructing all-weather roads, strategic bridges, and tunnels (such as the Zojila Tunnel). India has deployed S-400 air defense systems, Pinaka rocket systems, and state-of-the-art surveillance drones to counter Chinese drones and missiles at the borders. To prevent China from transforming the Gwadar Port into a naval base, the Indian Navy has intensified surveillance in the Andaman and Nicobar Islands and the Indian Ocean. India has enhanced its capability to disrupt Chinese shipping supply lines at the Strait of Malacca. As an alternative to China's 'One Belt One Road' and CPEC initiatives, India is actively advancing the India-Middle East-Europe Economic Corridor (IMEC) in collaboration with the US, Europe, and Saudi Arabia; the primary objective is to challenge China's economic dominance on the global stage. As part of a strategy to contain China, India is exerting strategic pressure by supplying BrahMos missiles and defense equipment to nations like Vietnam and the Philippines, which have border disputes with China. India developed the Chabahar Port in Iran to counter the Chinese-controlled Gwadar Port in Pakistan. This enabled India to establish direct trade routes with Central Asian nations and Russia, bypassing the need to rely on Pakistan. Overall, India is successfully implementing a dual strategy of "robust defense and credible diplomacy" to counter China's economic might and Pakistan's military provocations.




# నేటిధాత్రి®

22ND ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక





మంగళవారం 07-07-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 89 రూ॥ 6.00


## శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి

ఘనంగా నివాళులర్పించిన ప్రధాని మోదీ



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ

12లో



## పీవోకేలో మళ్లీ నిరసనలు

- రోడ్డుపైకి వచ్చిన నిరసనకారులు
- పాక్ దళాల కాల్పుల్లో మరొకరు మృతి
- భారత్ సాయం కోరిన కొందరు

శ్రీనగర్, నేటిధాత్రి:
పాకిస్థాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో

12లో

## తెలంగాణలో పర్యాటకాభివృద్ధిపై సీఎం ఫోకస్

- తారామతి బారాదరి, దుర్గం చెరువు అభివృద్ధికి ఆదేశాలు
- గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌పై కసరత్తు ప్రారంభించాలి



హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎం.సీ.ఆర్. హెచ్.ఆర్.డి. బోధి పెవిలియన్‌లో పర్యాటక శాఖపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో తారామతి బారాదరిని మరింత ఆకర్షణీయమైన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, దుర్గం చెరువును పూర్తి స్థాయి టూరిజం హబ్‌గా తీర్చిదిద్దాలని సూచించారు. మంజీరా, దిల్‌కుషా గెస్ట్ హౌస్‌లను ఆధునీకరించడంతో పాటు వికారాబాద్‌ను టూరిజం హబ్ డెవలప్‌మెంట్ పథకం కింద అభివృద్ధి చేయాలని ఆదేశించారు. వికారాబాద్‌లోని వీరభద్రస్వామి ఆలయాన్ని యాదాద్రి తరహాలో అభివృద్ధి చేసి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. అటవీ శాఖ భూములను ఎకో టూరిజం ప్రాజెక్టులుగా అభివృద్ధి చేయాలని, గుర్రంగూడ ఎకో పార్క్ తరహాలో నగరంలో మరిన్ని ఎకో పార్కులు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఫ్యూచర్ సిటీలోని అటవీ భూములను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసి అర్బన్ ఫారెస్ట్‌లుగా తీర్చిదిద్దాలని, ఇందుకోసం ప్రత్యేక అధికారిని నియమించాలని చెప్పారు. పురానాపూల్ హెరిటేజ్ బ్రిడ్జిని పర్యాటక ఆకర్షణగా మార్చి అవసరమైతే ట్రాఫిక్‌ను మళ్లించి సందర్శకులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని సూచించారు. డిసెంబర్‌లో నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌కు ఇప్పటి నుంచే సన్నాహాలు ప్రారంభించి, శాఖల మధ్య సమన్వయం కోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.



## గిరిజన ప్రాంతాల్లోనూ అన్నా క్యాంటీన్లు



- పబ్లిక్ గ్రీవెన్స్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి
- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు

అమరావతి, నేటిధాత్రి:
గిరిజన ప్రాంతాల్లో కూడా అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గిరిజనులకు నాణ్యమైన భోజనం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. సోమవారం రియల్ టైమ్ గవర్నెన్స్ కేంద్రం నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం సమీక్ష నిర్వహించారు. పబ్లిక్ గ్రీవెన్స్ వ్యవస్థలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. పట్టణ స్థానిక సంస్థల్లో మూడు నెలల్లో జీరో వేస్ట్ లక్ష్యంతో చెత్త తొలగింపు చర్యలు చేపట్టాలని సూచించారు. తాగునీటి సరఫరా, ఇంటింటికీ చెత్త సేకరణ, స్వచ్ఛ రథాల నిర్వహణపై స్పష్టమైన ఎస్‌ఓపీ రూపొందించాలని అధికారులకు నిర్దేశించారు. గంజాయి నిర్మూలన చర్యలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, అన్ని శాఖల్లో 'అవేర్ 2.0' అమలుపై నెలరోజుల్లో సమీక్ష నిర్వహించాలని సూచించారు. మారుమూల ప్రాంతాల్లో కమ్యూనికేషన్ టవర్లు ఏర్పాటు చేసి నెట్‌వర్క్ కనెక్టివిటీ మెరుగుపర్చేందుకు కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు.

## మత్స్యకారుల గల్లంతుపై డిప్యూటీ సీఎం ఆందోళన

గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని పవన్ ఆదేశం



అమరావతి, నేటిధాత్రి:
విశాఖ హార్బర్ నుంచి చేపల వేటకు వెళ్లిన ఏడుగురు మత్స్యకారులు గల్లంతైన ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే విస్తృత స్థాయిలో గాలింపు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మెరైన్ పోలీసులు, కోస్ట్ గార్డ్, నేవీ సమన్వయంతో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగించాలని సూచించారు. గల్లంతైన మత్స్యకారుల కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. విజయనగరం, విశాఖ కలెక్టర్లు చేపట్టిన సహాయక చర్యలపై మంత్రి కొండపల్లి, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడికి వివరించారు. ఏడుగురిలో ఆరుగురు లైఫ్ జాకెట్లు ధరించినట్లు, నేవీ హెలికాప్టర్లతో గాలింపు కొనసాగుతోందని తెలిపారు. మత్స్యకారులను సురక్షితంగా రక్షించేందుకు ప్రభుత్వం అన్ని వనరులతో ముమ్మరంగా చర్యలు కొనసాగిస్తోందని అధికారులు వెల్లడించారు.

## పశ్చిమాసియాలో దారికొస్తున్న పరిస్థితి

చమురు ఉత్పత్తి పెంచాలని ఒపెక్ ప్లస్ దేశాల నిర్ణయం



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గిన నేపథ్యంలో ముడి చమురు ఉత్పత్తి

12లో

## బీజేపీ కార్యాలయంలో శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి

ఘనంగా నివాళులర్పించిన నేతలు



హైదరాబాద్, నేటిధాత్రి:
శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి, దలైలామా జన్మదినం సందర్భంగా కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి నివాళులర్పించారు. దేశ సమైక్యతకు ముఖర్జీ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా చర్యల్లో పక్షపాతం చూపుతోందని, ఎంఐఎంకు చెందిన అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. సామాన్యుల విషయంలో ఒక తీరు, అధికార పార్టీ మిత్రుల విషయంలో మరో తీరు అవలంబిస్తోందని విమర్శించారు. హైకోర్టు సూచనలను కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అందరికీ ఒకే చట్టం, ఒకే న్యాయం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## ముఖర్జీ సేవలు చిరస్మరణీయం

కాంగ్రెస్‌పై కిషన్ రెడ్డి విమర్శలు




హైదరాబాద్, నేటిధాత్రి:
శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి, దలైలామా జన్మదినం సందర్భంగా కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి నివాళులర్పించారు. దేశ సమైక్యతకు ముఖర్జీ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా చర్యల్లో పక్షపాతం చూపుతోందని, ఎంఐఎంకు చెందిన అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. సామాన్యుల విషయంలో ఒక తీరు, అధికార పార్టీ మిత్రుల విషయంలో మరో తీరు అవలంబిస్తోందని విమర్శించారు. హైకోర్టు సూచనలను కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అందరికీ ఒకే చట్టం, ఒకే న్యాయం అమలు చేయాలని డిమాండ్ చేశారు.


## అయోధ్య విరాళాలపై బీజేపీ క్షమాపణ చెప్పాలి

మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్



సిద్దిపేట, నేటిధాత్రి:
అయోధ్య రామమందిర విరాళాల వ్యవహారంపై బీజేపీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. రాముడి పేరుతో ప్రజల నుంచి విరాళాలు సేకరించి అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా స్పందించాలని కోరారు. భక్తి పేరుతో రాజకీయాలు చేయడం తగదన్నారు. దేవాలయ నిధుల వ్యవహారంపై పారదర్శక దర్యాప్తు జరగాలని డిమాండ్ చేశారు. ఓటరు సవరణ ప్రక్రియలో ప్రతి అర్హుడి ఓటు నమోదు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## బీఎల్‌వోల నిర్లక్ష్యంపై బీఆర్ఎస్ ఫిర్యాదు

ఎన్నికల సంఘానికి వినతి




హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్రవ్యాప్తంగా బీఎల్‌వోలు సక్రమంగా పనిచేయడం లేదని మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలతో కలిసి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఎన్యూమరేషన్ ఫారాలు అందరికీ చేరడం లేదని, గడువు పెంచడంతో పాటు డూప్లికేట్ ఓట్లపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక ఫిర్యాదులు తమ దృష్టికి వచ్చాయని తెలిపారు. ఓటర్ల పేర్ల నమోదులో గందరగోళాన్ని వెంటనే నివారించాలని సూచించారు. బీఎల్‌వోలకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసి ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

## బెంగాల్‌లో మూడు రాజ్యసభ స్థానాలకు నోటిఫికేషన్

24న ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదల




కోల్‌కతా, నేటిధాత్రి:
పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీల రాజీనామాలతో

12లో

## పాత ఫర్నిచర్ పడేస్తున్నారా?.. జీహెచ్‌ఎంసీ గుడ్‌న్యూస్




హైదరాబాద్, నేటిధాత్రి:
నగరవాసులకు జీహెచ్‌ఎంసీ గుడ్‌న్యూస్ చెప్పింది. ఇంట్లో పనికిరాని పాత పరుపులు, సోఫాలు, కుర్చీలు, టేబుళ్లు వంటి భారీ వ్యర్థాలను ఇకపై రోడ్లపై, మురుగు కాలువల్లో పడేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. పాత ఫర్నిచర్, పరుపులను ఇంటి వద్ద నుంచే ఉచితంగా సేకరించే ప్రత్యేక సేవను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ మేరకు జీహెచ్‌ఎంసీ తన అధికారిక 'ఎక్స్' వేదికగా వివరాలు వెల్లడించింది. ప్రస్తుతం సికింద్రాబాద్, ఖైరతాబాద్, గోల్కొండ, చార్మినార్, రాజేంద్రనగర్, శంషాబాద్ జోన్లలో ఈ సేవ అందుబాటులో ఉంది. క్యూఆర్ (ఝ=) కోడ్‌ను స్కాన్ చేసి డోర్‌స్టెప్ పికప్‌ను ముందుగానే బుక్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. సేకరించిన వ్యర్థాలను శాస్త్రీయ విధానంలో రీసైక్లింగ్ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎక్కడపడితే అక్కడ భారీ వ్యర్థాలను వేయకుండా ఈ సేవను వినియోగించి పరిశుభ్రమైన హైదరాబాద్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని జీహెచ్‌ఎంసీ ప్రజలకు పిలుపునిచ్చింది.

## కేసీఆర్ అసెంబ్లీకి రావాలి.. కాళేశ్వరంపై సమాధానం చెప్పాలి



- తేదీ చెబితే ప్రత్యేక అసెంబ్లీకి సిద్ధం: మంత్రి పొంగులేటి
- కాళేశ్వరం, ఇందిరమ్మ ఇళ్లపై ప్రజల ముందే చర్చిద్దామని సవాల్



సిద్దిపేట, నేటిధాత్రి:
కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార–పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. కేసీఆర్ తేదీ, సమయం చెబితే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఎందుకు కుంగిపోయిందో, వేల కోట్ల ప్రజాధనం ఎలా వృథా అయిందో ప్రజల ముందే వివరించాలని సవాల్ విసిరారు. సిద్దిపేట జిల్లా ములుగు మండలంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ చేసిన సందర్భంగా మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.

కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, అది కుంగిపోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల పన్నుల డబ్బుతో నిర్మించిన ప్రాజెక్టు నాణ్యతపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత బీఆర్ఎస్ నాయకత్వానిదేనన్నారు. ప్రభుత్వం మీద నిరాధార ఆరోపణలు చేయడం మానేసి అసెంబ్లీ వేదికపై బహిరంగ చర్చకు రావాలని కేసీఆర్‌ను ఆహ్వానించారు. రాష్ట్రంలో పూరిగుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలకు దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని, ఇప్పటికే తొలి విడతలో లక్షా 30 వేల ఇళ్ల గృహప్రవేశాలు పూర్తయ్యాయని తెలిపారు. రెండో విడతలో రెండున్నర లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టామని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి కులం, మతం, పార్టీతో సంబంధం లేకుండా ఇళ్లు అందిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.



## ఐటీ పార్క్ నిర్మించాల్సిన చోట డంప్‌యార్డా?

- సిద్దాపూర్ డంప్‌యార్డు జీవో వెంటనే రద్దు చేయాలి
- లేకపోతే 20 గ్రామాల ప్రజలతో కలిసి ఉద్యమం: హరీశ్ రావు

హైదరాబాద్, నేటిధాత్రి:
రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం సిద్దాపూర్‌లో డంప్ యార్డు ఏర్పాటు నిర్ణయంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్న స్థానిక రైతులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు హైదరాబాద్‌లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు గారిని కలిసి వినతిపత్రం అందజేశారు. డంప్ యార్డు వల్ల తాము ఏ విధంగా నష్టపోతున్నామో వివరిస్తూ ఆయన ముందు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయానికి వ్యతిరేకంగా తమ పక్షాన పోరాడాలని, తమకు న్యాయం జరిగేలా చూడాలని వారు కోరారు. రైతుల వినతిపై స్పందించిన మాజీ మంత్రి హరీశ్ రావు గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు. రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం సిద్దాపూర్ గ్రామంలో 86 ఎకరాల్లో డంప్ యార్డు ఏర్పాటు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నం. 641 తీసుకురావడం అత్యంత దుర్మార్గమైన చర్య. పచ్చని వ్యవసాయ భూముల మధ్య, జనావాసాలకు సమీపంలో డంప్ యార్డు ఏర్పాటు చేయాలనుకోవడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలకు నిదర్శనం. ఈ నిర్ణయాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. సిద్దాపూర్‌తో పాటు చుట్టుపక్కల ఉన్న దాదాపు 20 గ్రామాలు ఈ డంప్ యార్డు వల్ల తీవ్రంగా నష్టపోతాయి. ఈ గ్రామాల ప్రజలంతా పూర్తిగా వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. ఇప్పుడు ఆ చెరువు పక్కనే డంప్ యార్డు పెడితే ఆ నీరు పూర్తిగా కలుషితమై, సాగు నీటితో పాటు తాగునీటికీ తీవ్ర ముప్పు వాటిల్లుతుంది. అంతేకాకుండా ఎంతో ప్రసిద్ధి చెందిన జహంగీర్ పీర్ దర్గా కూడా ఇక్కడే ఉండటంతో, ఆ కాలుష్యం స్థానికులతో పాటు భక్తులకు కూడా శాపంగా మారడం ఖాయం. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇదే ప్రాంతంలో, డంప్ యార్డుకు కేటాయించిన సర్వే నంబర్లు 252, 278, 361లో ఉన్న 334 ఎకరాల్లో ఐటీ పార్క్ నిర్మించాలని వేము ప్రణాళికలు రూపొందించాం. ఇక్కడ ఐటీ పార్క్ వస్తే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని బీఆర్ఎస్ సంకల్పించింది. కానీ, ఉపాధి కల్పించాల్సిన భూముల్లో కాంగ్రెస్ ప్రభుత్వం డంప్ యార్డు ఏర్పాటు చేసి స్థానిక ప్రజల బతుకులను చిదిమేయాలని చూడటం శోచనీయం. యువతకు అవకాశాలు కల్పించాల్సిన చోట కాలుష్యాన్ని, రోగాలను ఇవ్వడమే ప్రజాపాలనా?

ప్రభుత్వం డంప్ యార్డులను ఏర్పాటు చేయాలనుకుంటే ప్రజలకు ఏమాత్రం ఇబ్బంది కలగని చోట, జనావాసాలు, గ్రామాలు లేని ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలి. కానీ ఇలా పచ్చని పల్లెలను, పొలాలను, రైతులను ఆగమాగం చేయడం ఏమాత్రం తగదు.

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సిద్దాపూర్ డంప్ యార్డు నిర్ణయాన్ని బేషరతుగా ఉపసంహరించుకోవాలి. లేనిపక్షంలో నష్టపోతున్న ఆ 20 గ్రామాల ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని, స్థానిక రైతులకు అండగా నిలబడి పోరాడుతుందని హెచ్చరిస్తున్నాం.

# మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..

**అభివృద్ధి ,సంక్షేమ ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా కృషి.. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి...**



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో సోమవారం చెన్నూర్ ఎమ్మెల్యే,రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మార్నింగ్ వాక్ నిర్వహించారు. గద్దెరాగడి ఏరియాలోని శ్రీనివాస గార్డెన్ నుండి మంత్రి వివేక్ మార్నింగ్ వాక్ ప్రారంభించారు. అమ్మ గార్డెన్ ఏరియా 9వ వార్డులోని పలు వీధుల్లో కాలినడకన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారి



సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డులో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రహదారుల నిర్మాణం, డ్రైనేజీ వంటి మౌలిక వసతులపై ప్రజలు చేసిన వినతులను మంత్రి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, ఎమ్మార్వో సతీష్ కుమార్, అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, మున్సిపాలిటీకి ఇప్పటికే సుమారు 80 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, అందులో భాగంగానే తొమ్మిదవ వార్డు అభివృద్ధికి ఇప్పటికే నాలుగు కోట్ల 80 లక్షల రూపాయల నిధులు విడుదల చేయడం జరిగిందని అభివృద్ధి పనులు సైతం జరుగుతున్నాయని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండటమే ప్రజాప్రతినిధుల ప్రథమ బాధ్యత అని,రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ పథకాల కార్యక్రమాల ఫలాలు ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేస్తాం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధులు అబ్దుల్ అజీజ్, మెట్ట సుధాకర్,జిల్లా సెక్రెటరీ గోపతి బానేష్, పట్టణ అధ్యక్షులు వోడ్నాల శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ భీమ మల్లేష్, కౌన్సిలర్లు గుర్రం శ్రీనివాస్, కూతురు ప్రభాకర్,పట్టణ మాజీ అధ్యక్షులు పల్లె రాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, మున్సిపల్ అధికారులు, కార్యకర్తలు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నడికూడ మండల నూతన ప్రెస్ క్లబ్ ఏకగ్రీవ ఎన్నిక

**అధ్యక్షులుగా నారగాని రమేష్,ప్రధాన కార్యదర్శిగా పంచనేని భాస్కరరావు నియామకం.**



**నడికూడ, నేటిధాత్రి:** మండల కేంద్రంలో నూతన ప్రెస్ క్లబ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నడికూడ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా నారగాని రమేష్,ప్రధాన కార్యదర్శిగా పంచనేని భాస్కరరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మండల ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా గడ్డం బాల రాజు,ఉపాధ్యక్షులుగా ముక్కెర చిరంజీవి,ఐలి విజయ్,సహాయ కార్యదర్శిగా బొమ్మ అశోక్,భైరి సుధీర్ కుమార్,కోశాధికారిగా ఎండి జమాలుద్దీన్,కార్యవర్గ సభ్యులుగా తోంబురపు రజనీకాంత్,బెజ్జంకి రాజేందర్,తాళ్ల రవి,చుక్క సతీష్ లను ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతనంగా ఎన్నుకో బడిన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ నడికూడ మండల నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గా



కమిటీ సభ్యులుగా ఎన్నుకున్న ప్రతి ఒక్క జర్నలిస్టు మిత్రునికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తు న్నామని,నిబంధనలకు అనుగునంగా జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. మండల కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టు మిత్రులు ఎవరికైనా ఎలాంటి సమస్యలు ఉన్న, కమిటీ సభ్యుల దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

మండల కేంద్రంలోని అధికారులు, రాజకీయ నాయకులు ప్రెస్ క్లబ్ నూతన కమిటీకి సహకరించాలని కోరారు.

# ఎన్యూమరేషన్ ప్రక్రియను వంద శాతం విజయవంతం చేయాలని

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ....**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** స్పెషల్ ఇంటెన్సివ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం బిఎల్ఓ సదయ్య, సూపర్ వైజర్ జితేందర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి, ?కలెక్టర్ రాహుల్ శర్మకు ఎన్యూమరేషన్ ఫారాలు అందచేశారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ పోలింగ్ కేంద్రం 79 లో ఓటు హక్కు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఓటర్ల నమోదు, మార్పులు చేర్పులకు సంబంధించి ఓటర్ల నుండి సేకరించిన ఎన్యూమరేషన్ ఫారాలను ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ఎన్నికల సంగం ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నూతన ఓటర్ల నమోదు, మరణించిన ఓటరు పేర్లు తొలగింపు, చిరునామా మార్పులు వంటి వివరాలను పకడ్బందీగా సేకరిస్తున్నారని ప్రజలు సహకరించాలని సూచించారు. ఈ ఎన్యూమరేషన్ ప్రక్రియను వంద శాతం విజయవంతం చేయాలని, ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

# ప్రమాదకరంగా కంకర రాయి తరలింపు..

**శాయంపేట, నేటిధాత్రి:**

**చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్.....**



శాయంపేట మండలం మందా రిపేట ప్రధాన రహదారిపై ఉన్న ఓ క్రషర్ నుంచి డీసీఎం వాహనాల్లో కంకర రాయిని అత్యంత ప్రమాదకరంగా తరలిస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహనం వెనుక భాగంలో ఎలాంటి డోర్ లేదా రక్షణ ఏర్పాటు లేకుండానే కంకర రాయిని లోడ్ చేసి రహదారిపై తీసుకెళు తుండడంతో ప్రయాణి కులు, ద్విచక్ర వాహనదా రులు ప్రాణభయంతో ప్రయా ణించాల్సిన పరిస్థితి నెలకొం ది. ప్రయాణ సమయంలో రాళ్లు కిందపడితే తీవ్రమైన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు చెబుతు న్నారు. ఇలాంటి నిర్లక్ష్యంతో ప్రమాదం సంభవిస్తే దానికి బాధ్యులు ఎవరు అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రమాదాలు జరగకముందే సంబంధిత అధికారులు, పోలీసులు స్పందించి క్రషర్ యజమానులకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు రవాణా నిబంధనలు కచ్చితంగా పాటించేలా చర్యలు తీసు కోవాలని కోరుతున్నారు . ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా జరుగు తున్న ఈ తరలింపుపై రవాణా శాఖ, పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టి సారించి తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి.

**జిల్లా ప్రగతికి కార్యాచరణ వేగవంతం....యూరియా సరఫరా పై అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలి....అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలి....మేడారం మాస్టర్ ప్లాన్ పై ప్రత్యేక దృష్టి సారించాలి....రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**




**ములుగు, నేటిధాత్రి:** మేడారం ఆలయ అభివృద్ధి, మాస్టర్ ప్లాన్ అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని, వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో కొనసాగుతున్న పెండింగ్ అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి మేడారం ఆలయ అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ, ఐడీఓసీ పనుల పురోగతి, రామచంద్రపురం భూసర్వే, పైలాన్ నిర్మాణం, వర్షాల పరిస్థితి, రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి చేపట్టాల్సిన సన్నాహక చర్యలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ రహదారుల అభివృద్ధి కోసం పంచాయతీరాజ్ శాఖ ద్వారా సుమారు రూ. 6,000 కోట్ల విలువైన పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ములుగు జిల్లాలో పర్యటించే సందర్భంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టేలా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. జాతీయ రహదారి పక్కన గట్టమ్మ దేవాలయం సమీపంలో పంచాయతీరాజ్ రోడ్డు పనులకు భూమిపూజ, నూతన కలెక్టరేట్, మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్, కేంద్రీయ విద్యాలయం, పొట్లాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్, కరకట్టల నిర్మాణం తదితర కీలక అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో చేపట్టిన ప్రధాన అభివృద్ధి కార్యక్రమాలను ఒకే శిలాఫలకంపై పొందుపరిచి, రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. మేడారం సమ్మక్క--సారలమ్మ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఆలయ పరిసరాల్లో భూసేకరణ, రహదారుల విస్తరణ, క్యూ లైన్ల పునర్వ్యవస్థీకరణ, అతిథి గృహం, ఆసుపత్రి, కాటేజీలు, పార్కింగ్, పారిశుధ్య సదుపాయాలు, జంపన్న వాగు పరిసరాల అభివృద్ధి తదితర అంశాలతో సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించాలని సూచించారు. ప్రకృతి అందాలను పరిరక్షిస్తూ పర్యాటక అభివృద్ధికి అనుగుణంగా పనులు చేపట్టాలని, గట్టమ్మ దేవాలయం, పంచాయతీరాజ్ పైలాన్, ట్రైబల్ యూనివర్సిటీ, కలెక్టరేట్ తదితర ప్రాంతాలను అనుసంధానిస్తూ ములుగు జిల్లాను ఆకర్షణీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆలయ అభివృద్ధి పనుల్లో పూజారులు, స్థానిక ప్రజలు, అధికారులు పరస్పర సహకారంతో ముందుకు రావాలని కోరారు. యుద్ధ ప్రాతిపదికన జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రామచంద్రపురం పరిధిలోని 10,600 ఎకరాల భూముల రీసర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని, పొట్లాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్, రామప్ప--లక్నవరం పైప్‌లైన్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. జంపన్న వాగులో ఏడాది పొడవునా నీరు ఉండేలా చర్యలు చేపట్టాలని, రైతులకు యూరియా కొరత లేకుండా తగిన నిల్వలు, సరఫరా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వరదల సమయంలో అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, పట్వారిపల్లె, సర్వాపురం గ్రామాల్లో రీసర్వే ప్రక్రియను వేగవంతం చేసేందుకు సర్వేయర్ల ప్రత్యేక బృందాలను సిద్ధం చేయాలని సూచించారు. వర్షాకాలంలో తాగునీరు కలుషితం కాకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టి ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని, అటవీశాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల మొక్కలను అందుబాటులో ఉంచి విస్తృతంగా మొక్కల నాటకం చేపట్టాలని ఆదేశించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు ముందుగా మేడారం ఆలయానికి సంబంధించిన పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పెండింగ్ బిల్లుల చెల్లింపులకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, రైతుబంధు, ఉద్యోగుల జీతాల చెల్లింపులు పూర్తయిన వెంటనే పెండింగ్ బిల్లులను కూడా విడుదల చేసే చర్యలు చేపడతామని పేర్కొన్నారు. వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

భారీ వర్షాలు, వరదల అవకాశాలను ముందుగానే అంచనా వేసి లోతట్టు ప్రాంతాలు, వాగులు, వంకల పరిసర గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. మంచినీటి సరఫరాలో కలుషితం కాకుండా పైప్‌లైన్ లీకేజీలను వెంటనే సరిచేయాలని, నీటి నిల్వ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వాగులు, వంకలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో గర్భిణీలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారిని అవసరమైతే ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా పరిపాలన, పోలీసు, ఎండోమెంట్స్, పారిశుధ్య, వైద్య, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టొప్పో, జిల్లా అటవీ అధికారి వికాస్ మీనా, అదనపు కలెక్టర్లు సి. హెచ్. మహేందర్ జి, ఎం. సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, ఆర్డీవో కృష్ణవేణి, డీఆర్వో రవికుమార్, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉదయ్ ప్రథమ వర్ధంతి: కాంగ్రెస్ నేతల నివాళి



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:** మావోయిస్టు కేంద్ర కమిటీ మాజీ సభ్యుడు, ప్రజా ఉద్యమ నాయకుడు గాజర్ల రవి అలియాస్ గణేష్ ఉదయ్ గార్ల ప్రథమ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం టేకుమట్ల మండలం వెలిశాల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ఉదయ్ గార్ల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండి సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ, "గణేష్ ఉదయ్ గారు ప్రజా సమస్యల కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయన త్యాగం, నిబద్ధత ఈరోజు మన అందరికీ స్ఫూర్తి. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం పోరాడే వారికి అండగా ఉంటుంది" అని అన్నారు. హాజరైన నాయకులు కార్యకర్తలు రెండు నిమిషాల పాటు మౌనం పాటించి ఉదయ్ గార్ల ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో టేకుమట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్, మాజీ సర్పంచ్ భద్రయ్య, మాజీ ఎంపిటిసి రెంటాల సంపత్, గండు సతీష్, వీరాలా నాయకులు దూడపాక తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం కన్వీనర్ గా రమణ కుమార్





**కో కన్వీనర్ కృష్ణమూర్తి ఎన్నిక**

**భూపాలపల్లి, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర వార్డ్ మెంబర్ల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగవెల్లి జ్యోతి ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా నియోజకవర్గం కన్వీనర్ రేణుకుంట్ల రమణ కుమార్, కో-కన్వీనర్ గా మారె పల్లి కృష్ణమూర్తి లను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా నియోజకవర్గ పరిధిలోని వార్డ్ మెంబర్ల హక్కుల కోసం అనునిత్యం పోరాటం చేస్తామని అన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకోబడ్డ వార్డ్ మెంబర్లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని వారు కోరారు. రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు కట్టుబడి పని చేస్తామని వారు హామీ ఇచ్చారు. సర్పంచులకు ఏ విధంగా గౌరవ వేతనం ప్రతినెల ఇస్తున్నారో అదే పద్ధతిలో రాష్ట్రంలో గెలుపొందిన వార్డ్ మెంబర్లకు గౌరవ వేతనం వారు అన్నారు మా మీద నమ్మకంతో భూపాలపల్లి నియోజకవర్గం బాధ్యతలు అందజేసిన ఫోరం వ్యవస్థాపక అధ్యక్షురాలకు కృతజ్ఞతలు వారు తెలిపారు.

# నర్సంపేటలో అక్రమ ఫీజుల పై పేరెంట్స్ పోరుబాట



**అమరవీరుల స్థూపం వద్ద పేరెంట్స్ భారీ ధర్నా..చర్చలకు సిద్ధమన్న అధికారులు....**

**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట నియోజకవర్గంలోని ప్రైవేట్ పాఠశాలల్లో కొనసాగుతున్న అక్రమ ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేస్తూ పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం అమరవీరుల స్థూపం వద్ద భారీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వందలాది మంది విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధిక ఫీజుల నియంత్రణతో పాటు ప్రతి ప్రైవేట్ పాఠశాలలో పేరెంట్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని, యాజమాన్యాలు ఇష్టారీతిన పెంచుతున్న ఫీజులను వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. పుస్తకాల పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టాలని, ఫైర్ సేఫ్టీ, ఆర్టీఏ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని కోరారు. అలాగే పాఠశాలల పరిసరాలు, స్కూల్ బస్సుల్లో విద్యార్థుల భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ధర్నాకు పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు హాజరై తల్లిదండ్రుల ఉద్యమానికి సంఘీభావం ప్రకటించారు. పేరెంట్స్ అసోసియేషన్ లేవనెత్తిన డిమాండ్లు న్యాయమైనవేనని పేర్కొంటూ, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు వాటిని సానుకూలంగా పరిశీలించాలని కోరారు.

**చర్చలకు తేదీ ప్రకటిస్తాం: ఏసీపీ,ఆర్డీవో.....** ధర్నా విషయం తెలుసుకున్న ఏసీపీ, ఆర్డీవో పేరెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులను కార్యాలయానికి పిలిపించి సమస్యలపై చర్చించారు. అనంతరం ఏసీపీ రవీందర్ రెడ్డి స్పందిస్తూ, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్చల తేదీని త్వరలో ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉద్యమానికి సంఘీభావం తెలిపిన నర్సంపేట మున్సిపాలిటీ కౌన్సిలర్లు బీరం భరతరెడ్డి, హన్మకొండ శ్రీధర్, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు, యూత్ క్లబ్‌ల ప్రతినిధులకు పేరెంట్స్ అసోసియేషన్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# చదువుకు ఆర్థిక ఇబ్బందులు అడ్డు కావొద్దు



**విద్యార్థినికి అండగా నిలిచిన బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న.**

**ములుగు, నేటిధాత్రి:** సేవే లక్ష్యంగా ప్రజల మధ్య నిరంతరం ఉంటూ విద్య, వైద్యం, ఉపాధి వంటి రంగాల్లో అవసరమైన వారికి చేయూతనందిస్తున్న బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న మరోసారి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థిని అంబటి శ్రీనిధి ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకు అవసరమైన నోట్‌బుక్స్ కొనుగోలు చేయలేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని భూక్య జంపన్న దృష్టికి తీసుకురాగా, ఆయన వెంటనే స్పందించారు. విద్యార్థిని చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఈరోజు తన మిత్రుల ద్వారా ఆమె ఇంటికి వెళ్లి అవసరమైన నోట్‌బుక్స్‌ను అందజేయించారు. ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ, "ఆర్థిక పరిస్థితులు ఏ విద్యార్థి చదువుకు అడ్డంకి కాకూడదు. చదువుకోవాలనే తపన ఉన్న ప్రతి విద్యార్థికి తమ వంతు సహాయం అందించడం సామాజిక బాధ్యత. భవిష్యత్తులో కూడా విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో అవసరమైన ప్రతి ఒక్కరికీ అండగా ఉంటాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండారపు రాజు గంగపుత్ర, ఎర్రల్ల నాగరాజు, పెంపెల్లి రాజు, చిన్ని, పెంపెల్లి సంపత్, కొంకటి కృష్ణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్ విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మొహమ్మద్ ఇర్ఫాన్**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** కేంద్ర ఎన్నికల కమిషనర్ ప్రతిష్టాత్మకంగా గత నెల 25వ తేదీ నుండి ఈ నెల 24వ తేదీ వరకు దేశంలోని నకిలీ, బోగస్, డబుల్, డెత్, పర్మినెంట్ షిఫ్ట్, లాంటి ఓటర్లను గుర్తించి తొలగించే విధంగా ఓటు హక్కుతో భారత దేశ రాజ్యాంగ వ్యవస్థను పటిష్టం చేసే విధంగా ఎస్ ఐ ఆర్ ను (స్పెషల్ ఇంటెన్స్ రివిజన్,,) ను ఇతర రాష్ట్రాలలో పూర్తి చేసుకుని మన తెలంగాణ రాష్ట్రమంతా బూత్ లెవెల్ ఆఫీసర్లను బీఎల్ ఓ గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల బీఎల్ ఏ లను నియమించి వారి ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు దక్కే విధంగా బీఎల్ ఓ లను డోర్ టు డోర్ పంపించడం జరుగుతుందికావున ప్రతి ఒక్కరు ఓటు హక్కు దక్కే విధంగా ఓటర్ సర్వే కు విచ్చేసిన అధికారులకు ప్రజల సహకరించగలరనిభూపాలపల్లి మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మొహమ్మద్ ఇర్ఫాన్ కోరారుసర్వేలో ప్రజలందరూ బాధ్యత యుతంగా తమ వంతు బాధ్యతగా భాగ్యసాములు కావాలని సకాలంలో తమరు ఓటర్ నమోదు చేసుకొని బిఎల్ఓ లకు సహకరించాలని కోరడం జరిగిందిఈ కార్యక్రమంలో బిఎల్ఓ, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలి



**బీఎల్ఏలకు మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ దిశానిర్దేశం**

**నర్సంపేట, నేటిధాత్రి:** ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ బీఎల్ఏలకు సూచించారు. సోమవారం నర్సంపేట పట్టణంలోని 25వ వార్డులో నిర్వహించిన ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో ఆమె పాల్గొని వార్డు ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఎల్ఏలకు ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్యూమరేషన్ ఫారాలను నిబంధనలకు అనుగుణంగా ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని, ఓటర్ల వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని, అవసరమైన సవరణలు సకాలంలో చేపట్టాలని సూచించారు. ప్రతి అర్హత కలిగిన ఓటరికి పూర్తి సహకారం అందించి, ఓటు హక్కు పరిరక్షణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ



మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, సొసైటీ డైరెక్టర్ కిసరి వెంకటేశ్వర్లు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి రమేష్, బీఎల్ఓ చింతల మౌనిక, కాంగ్రెస్ నాయకులు కిసరి నరేందర్, సిలువేరు కిరణ్, కొలువుల వెంకటేశ్వర్లు, సిలువేరు రవీందర్, చింతల కార్తీక్ రెడ్డి, ఎర్రబెల్లి రమేష్, కిసరి రాజీవ్, గుడికందుల సదానందం, కొలువుల గోపి, కాటబోయిన సాంబయ్య, మెరుగు కిరణ్, మొట్ల లావణ్య, ముద్రబోయిన రాజు, కాట అఖిల్, స్వామిశెట్టి శేఖర్, కాట రాహుల్, నల్లగొండ వంశీ, కొలువుల ఎల్లయ్య, కొలువుల స్వామి, గుండు రవిరాజ్, బన్నే గణపతి, గుడికందుల శీను, అపరాధపు సుమలత, అందె వినోద తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి మున్సిపల్ చైర్ పర్సన్ ఘన సన్మానం



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన అడ్వకేట్ సిలువేరు కిరణ్‌ను నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ సోమవారం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం అభినందనీయమని, న్యాయవాదుల సంక్షేమంతో పాటు న్యాయ వ్యవస్థ అభివృద్ధికి ఆయన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సిలువేరు కిరణ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, సొసైటీ డైరెక్టర్ కిసరి వెంకటేశ్వర్లు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి రమేష్, కాంగ్రెస్ నాయకులు కిసరి నరేందర్, కొలువుల వెంకటేశ్వర్లు, సిలువేరు రవీందర్, చింతల కార్తీక్ రెడ్డి, ఎర్రబెల్లి రమేష్, కిసరి రాజీవ్, గుడికందుల సదానందం, కొలువుల గోపి, కాటబోయిన సాంబయ్య, మెరుగు కిరణ్, మొట్ల లావణ్య, ముద్రబోయిన రాజు, కాట అఖిల్, స్వామిశెట్టి శేఖర్, కాట రాహుల్, నల్లగొండ వంశీ, కొలువుల ఎల్లయ్య, కొలువుల స్వామి, గుండు రవిరాజ్, బన్నే గణపతి, గుడికందుల శీను, అపరాధపు సుమలత, అందె వినోద తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపల్లి గ్రామానికి రేషన్ దుకాణం మంజూరు చేయాలని వినతి



**దుగ్గొండి, నేటిధాత్రి:** దుగ్గొండి మండలం మర్రిపల్లి గ్రామానికి ప్రత్యేక రేషన్ దుకాణం మంజూరు చేయాలని కోరుతూ గ్రామ సర్పంచ్ డ్యాగం సుజాత--సుధాకర్ ఆధ్వర్యంలో సోమవారం నర్సంపేట ఆర్డీవో ఉమారాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మర్రిపల్లి గ్రామంలో సుమారు 450 రేషన్ కార్డులు ఉన్నప్పటికీ ప్రత్యేక రేషన్ దుకాణం లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రామ ప్రజల సౌకర్యార్థం వెంటనే రేషన్ షాపు మంజూరు చేసి ప్రజల సమస్యను పరిష్కరించాలని ఆర్డీవోను కోరినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు డ్యాగం రాణి, ఎరుకల పద్మ, గ్రామస్తులు డ్యాగం శివాజీ, అల్లాపురం ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదం తర్వాత దాడి.. నిందితుడికి రిమాండ్




**గీసుగొండ, నేటిధాత్రి:** రోడ్డు ప్రమాదానికి కారణమై, బాధితుడు ప్రశ్నించడంతో అతనిపై దాడికి పాల్పడిన వ్యక్తిని గీసుగొండ పోలీసులు అరెస్ట్ చేసి సోమవారం కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్ విధించింది. గీసుకొండ సీఐ డి. విశ్వేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. గీసుగొండ మండలం మచ్చాపురం గ్రామానికి చెందిన బాల్తా బుచ్చిబాబు గత మే 21న సాయంత్రం 7 గంటల సమయంలో కిరాణా దుకాణానికి వెళ్లి తిరిగి వస్తుండగా, మచ్చాపురం--ఎలుకుర్తి రహదారిపై అదే గ్రామానికి చెందిన కంబాల వెంకటేష్ తన ద్విచక్రవాహనాన్ని అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ బుచ్చిబాబును ఢీకొట్టాడు. ఈ ఘటనపై బుచ్చిబాబు ప్రశ్నించగా, వెంకటేష్ తీవ్ర పదజాలంతో దూషించి చేతులతో వెన్ను, భుజాలపై కొట్టి దాడి చేశాడు. అనంతరం సమీపంలో ఉన్న రాయితో ఎడమ కాలి పాదంపై కొట్టడంతో బాధితుడికి తీవ్ర రక్తగాయాలయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన గీసుగొండ పోలీసులు నిందితుడు కంబాల వెంకటేష్‌ను అరెస్ట్ చేశారు. సోమవారం న్యాయస్థానం ముందు హాజరుపరచగా, కోర్టు రిమాండ్ విధించడంతో అతడిని జైలుకు తరలించినట్లు గీసుగొండ సీఐ డి. విశ్వేశ్వర్ తెలిపారు. చట్టాన్ని అతిక్రమించి దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# మక్కల కొనుగోలు అవినీతి పై విచారణ జరిపించాలి.



**ధర్నాలో పాల్గొన్నమాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి.**

**చిట్యాల, నేటిధాత్రి:** మక్కల కొనుగోళ్లలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపించి, రైతులకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చిట్యాల మండల కేంద్రంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మరియు చిట్యాల,



టేకుమట్ల, మొగుళ్ళపల్లి మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూరైతులు ఆరుగాలం కష్టపడి పండించిన మక్కలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తరలించేందుకు సొంతంగా హమాలీ, రవాణా తదితర ఖర్చులు భరించినప్పటికీ, గోదాంలలో స్థలం లేదని చెప్పి ఒక చోటు నుంచి మరో చోటుకు తిప్పి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు,అంతేకాకుండా, రైతులకు చెల్లించాల్సిన బిల్లుల్లో అక్రమంగా కోతలు విధించి ఒక్కో రైతుకు సుమారు రూ.10 వేల వరకు నష్టం కలిగించారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, రైతులకు రావాల్సిన మొత్తాన్ని పూర్తి స్థాయిలో చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా యూరియా పంపిణీలో అమలు చేస్తున్న యాప్ విధానం వల్ల సెల్‌ఫోన్ వినియోగం తెలియని, సాంకేతిక పరిజ్ఞానం లేని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని యూరియా యాప్‌ను వెంటనే రద్దు చేసి, గతంలో అమలులో ఉన్న సులభమైన విధానంలోనే యూరియా పంపిణీ చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో సీఎం అన్నదమ్ముల రాజ్యం నడుస్తుంటే, భూపాలపల్లి నియోజకవర్గం లో ఎమ్మెల్యే బామ్మర్దుల రాజ్యం కొనసాగుతోందని విమర్శించారు. రైతుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. రైతుల హక్కులను కాపాడేందుకు బిఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్, పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఏ రుకొండ రాజేందర్, మాజీ సర్పంచులు బిఆర్ఎస్ జిల్లా మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణను తనిఖీ చేసిన డిప్యూటీ తహశీల్దార్ అంజలిరెడ్డి



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి పట్టణంలోని పలు వార్డుల్లో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ సార్ కార్యక్రమాన్ని తహశీల్దార్ ఆదేశాల మేరకు ఈ రోజు డిప్యూటీ తహశీల్దార్ శ్రీమతి అంజలిరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆమె బూత్ లెవల్ అధికారులు

బిఎల్ఓలుతో మాట్లాడుతూ, ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణకు ఈ నెల 14వ తేదీ వరకు మాత్రమే గడువు ఉన్నందున క్షేత్రస్థాయిలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీని మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే అందిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసి, నిర్ణీత గడువులోగా ఎంట్రీ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని బిఎల్ఓలు మీ మీ బిఎల్ఏ ల సమన్వయంతో నిర్వహిస్తూ... ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సజావుగా నిర్వహించాలని ఆమె కోరారు. ఈ తనిఖీలో సూపర్వైజర్లు, బూత్ లెవల్ అధికారులు బిఎల్ఓలు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ గారి వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన మాజీ చైర్మన్

**ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం....**



**జహీరాబాద్, నేటిధాత్రి:** భారత మాజీ ఉప ప్రధాని, అణగారిన వర్గాల ఆశాజ్యోతి,నవభారత నిర్మాత 'బాబు జగ్జీవన్ రావ్ు' గారి వర్ధంతి సందర్భంగా ఈ రోజు ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం వారి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వై.నరోత్తం గారు మాట్లాడుతూ సమాజంలో సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం,వారి అభ్యున్నతి కోసం,సామాజిక సమానత్వం కోసం అలు పెరగని కృషి చేసిన సంఘ సంస్కర్త అని ఆయన జీవితాంతం మనందరికీ ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వామిదాస్,యం.మల్లేశం,హాసన్ పర్వానా,చెంగల్ జైపాల్, జైరాజ్,అబ్రహం మాదిగ,ధన్ రాజ్,ఉల్లాసం,చిన్న,మోహన్,నిర్మల్,మైకేల్,పవన్ రాథో డ్,కె.మల్లేశం,తదితరులు పాల్గొన్నారు

# పీఏసీఎస్ డైరెక్టర్‌కు ఘన సన్మానం



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ డైరెక్టర్‌గా ఇటీవల నియమితులైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కీసరి వెంకటేశ్వర్లును నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ సోమవారం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సొసైటీ డైరెక్టర్‌గా నియామకం పొందడం అభినందనీయమని, రైతుల సంక్షేమం, సహకార రంగ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజలకు మరింత సేవలందించాలని ఆకాంక్షించారు. అనంతరం కీసరి వెంకటేశ్వర్లుకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి రమేష్, కాంగ్రెస్ నాయకులు కిసరి నరేందర్, కొలువుల వెంకటేశ్వర్లు, సిలువేరు కిరణ్, సిలువేరు రవీందర్, చింతల కార్తీక్ రెడ్డి, ఎర్రబెల్లి రమేష్, కిసరి రాజీవ్, గుడికందుల సదానందం, కొలువుల గోపి, కాటబోయిన సాంబయ్య, మెరుగు కిరణ్, మొట్ల లావణ్య, ముద్రబోయిన రాజు, కాట అఖిల్, స్వామిశెట్టి శేఖర్, కాట రాహుల్, నల్లగొండ వంశీ, కొలువుల ఎల్లయ్య, కొలువుల స్వామి, గుండు రవిరాజ్, బన్నే గణపతి, గుడికందుల శీను, అపరాధపు సుమలత, అందె వినోద తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్....ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 68**




**జగిత్యాల, నేటిధాత్రి:** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అదేశించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం రోజున నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదుల, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ



జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం బి68బిశ్రీఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఇదివరకు ప్రజావాణి లో వచ్చిన 197 పెండింగ్ దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని లేని యెడల సంబంధిత జిల్లా అధికారి బాధ్యునిగా చేస్తూ మెమో జారీ చేయబడునని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్, శిక్షణ డిప్యుటీ కలెక్టర్ హరిణి, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సహకార సంస్థలో థర్డ్ పార్టీ ఉద్యోగిదే హవా

## ఆ ప్రైవేట్ ఉద్యోగి పైనే సంస్థ ఆధారం....



**భూపాలపల్లి, నేటిధాత్రి:** మహాదేవపూర్ మండల కేంద్రంలో ఉన్న గిరిజన సహకార సంస్థలో పనిచేస్తున్న ఓ థర్డ్ పార్టీ ఉద్యోగి కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న అతను ఆ సంస్థ లో అన్నిట్లో తానే అన్నట్లు విధులు నిర్వహించడం పట్ల ఆశ్చర్యానికి గురి చేస్తుంది మండల కేంద్రంలో గిరిజన సహకార సంస్థలో డిఆర్సి పాయింట్. ఏం ఎల్ ఎస్ పాయింట్ .గ్యాస్ గోదాం . తదితర వీటిలో ఇతను లేకుండా ఏమి పనులు కావాని దీనిపై ఉన్నత అధికారులకు. ఆధారాలతో లిఖిత పూర్వకంగా దరఖాస్తు పలువురు చేసిన. అధికారులు ఎవ్వరు స్పందించకపోవడం ఈ అవినీతిలో ఎందరు భాగ్య సామ్యులు ఉన్నారో తేల్చాలని షాడో మేనేజర్ గా వ్యవహరిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ పై చర్యలకు బయపడుతున్నారా అని మండల కేంద్రంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని సంస్థ కు చెడ్డ పేరు తేవద్దని బారి ఎత్తున అవినీతికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# వెలిశాలలో ఘనంగా గణేష్ అన్న 1వ వర్ధంతి



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** మావోయిస్టు ఈస్ట్ డివిజన్ మాజీ అగ్రనేత, ఉద్యమ స్ఫూర్తిగా నిలిచిన దివంగత గాజర్ల రవి అలియాస్ గణేష్ అన్న యొక్క 1వ వర్ధంతిని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం వెలిశాల గ్రామంలో భావోద్వేగాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ అన్న చిత్రపటానికి పూలమాలలు వేసి, అమరజీవికి పలువురు ప్రముఖులు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమం అంతా ఉద్యమ నినాదాలతో, విప్లవ గీతాలతో ప్రతిధ్వనించింది. గణేష్ అన్న కుటుంబ సభ్యులతో పాటు అనేక మంది అనుచరులు, శ్రేయోభిలాషులు ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. ముఖ్యంగా గణేష్ అన్న సోదరుడు గాజర్ల అశోక్ అన్న కుటుంబ సమేతంగా హాజరై నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తక్కలపల్లి రాజు మరియు చిట్యాల వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు గణేష్ అన్న చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి ఆయన త్యాగాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, గణేష్ అన్న జీవితం, ఆయన చేసిన త్యాగాలు రాబోయే తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. "ఆయన చూపిన మార్గం, ప్రజల కోసం చేసిన పోరాటం ఎప్పటికీ చిరస్మరణీయం. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనందరికీ నిజమైన నివాళి" అని తక్కలపల్లి రాజు, మహమ్మద్ రఫీ ఉమ్మడిగా పేర్కొన్నారు. చివరగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించి గణేష్ అన్న ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఓటరు భాగస్వామి కావాలి

## 22వ వార్డులో ఓటరు నమోదు కార్యక్రమంలో కౌన్సిలర్ బాణాల ప్రసన్న శ్రీనివాస్....



**నర్సంపేట, నేటిధాత్రి:** ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ప్రతి ఓటరు భాగస్వామి కావాలని, ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నర్సంపేట పట్టణ 22వ వార్డు కౌన్సిలర్ బాణాల ప్రసన్న శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని 22వ వార్డులో కౌన్సిలర్ బాణాల ప్రసన్న శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఎల్ఓ అధికారి శోభారెడ్డి, బీఎల్ఏ మూల త్రివేణి, బీఎల్ఏ బాణాల శ్రీనివాస్ పాల్గొని ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బాణాల ప్రసన్న శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఓటరు జాబితాలో ఉన్న అవకతవకలను సరిదిద్దేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. ఇంటింటికీ అందించిన ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి వివరాలతో నింపి బీఎల్ఓలకు అందజేయాలని సూచించారు. మరణించిన వారి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించడం, ఒకే వ్యక్తికి రెండు పేర్లు ఉన్నట్లయితే వాటిని సరిచేయడం, పేరు, ఇంటిపేరు వంటి వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయడం ద్వారా ఓటరు జాబితా ఖచ్చితత్వాన్ని కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొగుల ప్రభుదాస్, అంకాల సృజన్, మడికొండ రంజిత్, మంద కల్పన, మంద సుధాకర్, గొర్రె వజ్రమ్మ, మొలుగురి ప్రకాష్, అనిత, హర్షం కృష్ణ, సోలంకి భారతి, అంకుష్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు ను పరామర్శించిన



## నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ రెడ్డి



**పాటన్‌చేరు, నేటిధాత్రి:** రోడ్డు ప్రమాదంలో గాయపడిన బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు ని సోమవారం నాడు బీఆర్ఎస్ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన శంభిపూర్ రాజు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీకి ఆయన అందిస్తున్న సేవలు నిరంతరం కొనసాగాలని కోరుకుంటూ ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్ కూడా ఆదర్శ్ రెడ్డి తో కలిసి పాల్గొని శంభిపూర్ రాజు ని పరామర్శించి, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ఇష్టంతో చదవండి.. లక్ష్యాన్ని సాధించండి..



## పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి....

**పాటన్‌చేరు, నేటిధాత్రి:** ఇష్టపడిచదివి..క్రమశిక్షణతో ముందుకు సాగితే ఎంతటి లక్ష్యాన్ని అయినా సాధించవచ్చని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలో ఎంకేవై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పదవ తరగతి ప్రతిభావంతులకు నగదు పురస్కారల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పటాన్చెరు



మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచే సిన ఎంకేవై ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతిలో 500కు పైగా మార్కులు సాధించిన 30 మంది విద్యార్థులకు 5000 రూపాయల చొప్పున నగదు పురస్కారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో పదవ తరగతి అత్యంత కీలకమని అన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందిస్తూ భవిష్యత్తుకు బంగారు బాటను వేస్తున్నామని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో అత్యాధునిక సౌకర్యాలతో పాటు ఆధునిక వసతులతో కూడిన భవనాలు నిర్మించి అందుబాటులోకి తేవడం జరిగిందని తెలిపారు. పటాన్చెరు కేంద్రంలో కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యాసంస్థలు ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు.



ప్రభుత్వ విద్యా సంస్థల్లో నాణ్యమైన విద్యను అందించడం మూలంగా అడ్మిషన్లు సైతం దొరకని పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. ప్రతి సంవత్సరం నియోజకవర్గం వ్యాప్తంగా 10వ తరగతి విద్యార్థులకు మానసిక వికాస శిక్షణ తరగతులతో పాటు విద్యార్థులనుప్రోత్సహించేలా కార్యక్రమాలు చేపట్టడం పట్ల మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మండల విద్యా శాఖ అధికారి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు అశోక్, ప్రభాకర్, వెంకటేష్, రాజు, ఇమ్రాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యం..



## జిల్లా పోలీసులకు రెయిన్‌కోట్ల పంపిణీ

**సిరిసిల్ల, నేటిధాత్రి:** వర్షాకాలంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా పోలీసు శాఖ సోమవారం రెయిన్‌కోట్లను పంపిణీ చేసింది. రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పోలీసు సిబ్బందికి మంజూరైన రెయిన్‌కోట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. వర్షాకాలంలో విధులు నిర్వహించే పోలీసులకు అవసరమైన రక్షణ కల్పించడం తమ బాధ్యత అని అన్నారు. హైదరాబాదులోని డీజీపీ కార్యాలయం నుంచి మంజూరైన రెయిన్‌కోట్లను జిల్లా పోలీసు సిబ్బందికి పంపిణీ చేసినట్లు తెలిపారు. పోలీసు సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇస్తుందని, విధి నిర్వహణకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ (అడ్మిన్) సురేష్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తాం



## కష్టపడ్డ కార్యకర్తలను పార్టీ ఎప్పటికైనా గుర్తిస్తుంది: కత్తెర శాల శ్రీనివాస్

**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం మునిసిపాలిటీ పరిధిలోని కేసముద్రం విలేజ్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం టిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు చేయలేని పనులను కాంగ్రెస్ పార్టీ రెండున్నర సంవత్సరాలలో చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాడి నుండి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునివ్వడం జరిగిందని గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు కత్తెర శాల శ్రీనివాస్ తెలిపారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ ఎప్పుడైనా గుర్తిస్తుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ సమావేశం కేసముద్రం విలేజ్ వైస్ ప్రెసిడెంట్ కత్తెరశాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరగగా ముఖ్య నాయకులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి కీర్తి సురేందర్ జిల్లా కార్యదర్శి చిట్ల సంపత్ చిల్లంచెర్ల సతీష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు రైస్ మిల్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మాసాడి శ్రీనివాస్ మండల ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర రమేష్ కేసముద్రం విలేజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్ల రవి ఇందిరమ్మ కమిటీ మెంబర్ సుభాష్ రెడ్డి ఎస్టీ సెల్ గ్రామ పార్టీ అధ్యక్షుడు లావుడియా వెంకన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పెండల లక్ష్మణ్ గుబ వెంకన్న ఉల్లి వెంకటేశ్వర్లు కీర్తి సంపత్ కీర్తి సారయ్య ఎండిఅమీర్ గుండు లక్ష్మీనారాయణ బోళ్ల అశోక్ కట్కూరి జనార్దన్ వల్లందాస్ వెంకన్న దేవదానం తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా,సికిల్ సెల్,హిమోఫీలియా బాధితులకు తొలి ప్రాధాన్యతగా వికలాంగుల పెన్షన్లు,ఉచిత బస్ పాసులు ఇవ్వాలి

## ఏపీ తరహాలో నెలకు రూ.10 వేల పెన్షన్ అమలు చేయాలని తలసేమియా వెల్ఫేర్ సొసైటీ డిమాండ్....



**మంచిర్యాల, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గుర్తించిన 21 రకాల వైకల్యాల పరిధిలోకి వచ్చే తలసేమియా,సికిల్ సెల్, హిమోఫీలియా వంటి తీవ్రమైన రక్త సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి తొలి ప్రాధాన్యత కింద వికలాంగుల పెన్షన్లు,ఉచిత బస్ పాసులు తక్షణమే మంజూరు చేయాలని తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత నెల జూన్ 2న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రంలో రెండు లక్షల మంది వికలాంగులకు కొత్త పెన్షన్లు మంజూరు చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. అయితే నెల రోజులు గడిచినా కొత్త పెన్షన్ల మంజూరు ప్రక్రియ ప్రారంభం కాకపోవడం బాధాకరమన్నారు.

**ఏపీ తరహాలో రూ.10 వేల పెన్షన్ ఇవ్వాలి...** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలసేమియా,కిడ్నీ డయాలసిస్, క్యాన్సర్ తదితర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి నెలకు రూ.10 వేల పెన్షన్ అందిస్తోందని పేర్కొన్నారు. అదే విధంగా తెలంగాణ ప్రభుత్వం కూడా తలసేమియా,సికిల్ సెల్, హిమోఫీలియా బాధితులను ప్రత్యేక కేటగిరీగా గుర్తించి నెలకు రూ.10 వేల పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. ఈ వ్యాధులు జీవితాంతం కొనసాగే తీవ్ర ఆరోగ్య సమస్యలని,ప్రతి 15 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించుకోవాల్సి రావడంతో పాటు నిరంతరం మందులు వాడాల్సి ఉంటుందని తెలిపారు. దీంతో బాధిత కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందన్నారు.

**పేద కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం...** ఈ వ్యాధుల చికిత్స కోసం ప్రతి కుటుంబం నెలకు రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు ఖర్చు చేయాల్సి వస్తోందని తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన పేద కుటుంబాలు ఈ భారాన్ని భరించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఉచిత బస్ పాసులు అత్యవసరం....** తలసేమియా,సికిల్ సెల్, హిమోఫీలియా బాధితులు తరచూ బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్ కేంద్రాలు,హైదరాబాద్‌లోని ప్రత్యేక వైద్య నిపుణుల వద్దకు చికిత్స కోసం వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రయాణ ఖర్చులు తగ్గించేందుకు ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు 21 రకాల వైకల్యాలు ఉన్న వారికి ఉచిత బస్ పాసులు వెంటనే జారీ చేయాలని కోరారు. ప్రయాణ సౌకర్యం ఉంటేనే బాధితులు సకాలంలో చికిత్స పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ ఏడాదే వికలాంగులుగా గుర్తింపు పొందిన తలసేమియా,సికిల్ సెల్,హిమోఫీలియా బాధితులను ప్రత్యేక కేటగిరీగా పరిగణించి,తొలి ప్రాధాన్యతతో వికలాంగుల పెన్షన్లు,ఉచిత బస్ పాసులు మంజూరు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని కాసర్ల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తలసేమియా,సికిల్ సెల్ బాధితుల తల్లిదండ్రులు ఇసంపెల్లి సత్యనారాయణ, మడావి ధర్మేందర్,ఈశ్వర్‌రోజ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# మహిళలు, విద్యార్థినులు షీ టీం సేవలను వినియోగించుకోవాలి'

## ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళలకు అవగాహన:షీ టీం ఎస్సై స్వాతి...




**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట డివిజన్ పరిధిలో నిర్వర్తిస్తున్న షీ టీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట షీ టీం ఎస్సై స్వాతి మహిళలు, విద్యార్థినులకు సూచించారు. నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో షీ టీం ఆధ్వర్యంలో మహిళల భద్రత, చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై స్వాతి మాట్లాడుతూ.. మహిళలు, బాలికలు వేధింపులు, సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్ వంటి ఘటనలకు భయపడకుండా వెంటనే షీ టీం లేదా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అత్యవసర సమయంలో 100, 1930 హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించాలని తెలిపారు. షీ టీంను ఎలా సంప్రదించాలి, ఫిర్యాదు చేసే విధానం, సైబర్ భద్రత, సైబర్ దాడుల నివారణ, బాల్య వివాహాల దుష్పరిణామాలు, మహిళల అక్రమ రవాణా, మహిళలపై జరిగే వివిధ రకాల వేధింపులను గుర్తించడం, మహిళల రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆమె వివరించారు. తెలంగాణ పోలీసు శాఖ అందుబాటులోకి తీసుకొచ్చిన టీ-సేఫ్ యాప్‌ను ప్రతి మహిళ తమ మొబైల్‌లో ఇన్‌స్టాల్ చేసుకుని అవసరమైన సమయంలో వినియోగించుకోవాలని సూచించారు. చట్టాలపై అవగాహన కలిగి అప్రమత్తంగా ఉంటేనే మహిళలపై జరిగే నేరాలను సమర్థవంతంగా నివారించవచ్చని ఎస్సై స్వాతి పేర్కొన్నారు. చట్టాలపై అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీం కానిస్టేబుల్ భవ్య,ప్రభుత్వ ఆసుపత్రి మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

# రాజా వారి బంగ్లా పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రావ్ వర్ధంతి



**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజావారి బంగ్లా పాలిటెక్నిక్ కళాశాలలో ఆవరణలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 40వ, వర్ధంతి మహానీయుల స్ఫూర్తివేదిక ఆధ్వర్యములో ఘన శీ గా నిర్వహించారు ఈసందర్భంగా రాష్ట్ర చైర్మన్ ప్రజావాగ్గేయకారుదు తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారులు రాజారాంప్రకాష్ మాట్లాడుతూ దేశ ము కోసం చేసిన సేవలు గుర్తించి స్వాతంత్ర సమర భారతరత్న ప్రకటించాలని ప్రజావాగ్గేయకారుదు రాజారాం ప్రకాష్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో కవి పండితుడు భూరోజు గిరిరాజా చారికవి శ్రేష్టుడు వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటినరసింహ శర్మ సామాజిక సేవకులు గంధం నాగరాజు మైనార్టీ నేత బాలమియా గాయకుడు చింతకుంట కురుమయ్య బహుజన నాయకుడు బంక ల సురేష్ డి హెచ్ పి ఎస్ నాయకుడు శేఖర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల సమస్యలను స్వయంగా అడిగిన జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అధికారులు అత్యంత ప్రాధాన్యతగాతీసుకుని పరిష్కరించేందుకు తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో అన్ని శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై ప్రజల నుండి 112 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. నిర్లక్ష్యం వహించకుండా నిబంధనల ప్రకారం పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిన దరఖాస్తులపై త్వరితగతిన నివేదికలు రూపొందించి సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్వో వసంత కుమారి, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు

## ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం



పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

## సంప్రదించవలసిన చిరునామా..

**Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034**

ఆరోగ్య ధాత్రి



# కాన్పు సజావుగా జరగాలంటే.. ఈ జాగ్రత్తలు పాటించాల్సిందే!

కడుపులో మరో జీవం పెరుగుతున్న దశలో.. కాబోయే తల్లి తనతో పాటు, పసికందు ఆరోగ్యాన్నీ దృష్టిలో ఉంచుకోవాలి. కాన్పు సజావుగా జరిగేందుకు శరీరానికి కొంతమేర కదలికలు అవసరమైనా, ఎక్కువ శ్రమతో కూడిన పనులకు మాత్రం దూరంగా ఉండాల్సిందే.

బరువులు మోయొద్దు అని పెద్దలు చెప్పే మాట శాస్త్రీయమే. బరువైన వస్తువులను మోయడం, అటూ ఇటూ జరపడం వల్ల నడుము, వెన్నె ముకకు గాయం కావచ్చు. అప్పటికే జారి ఉన్న పెల్విక్ కండరాలు ఇంకాస్త దెబ్బతినవచ్చు.

ఎక్కువసేపు నిలబడే ఉండటం వల్ల కాళ్ల వాపులతో పాటు, నడుము నొప్పి వచ్చే ప్రమాదం ఉంది. ముఖ్యంగా మార్నింగ్ సిక్‌నెస్, నిస్సత్తువ ఉన్నవారు ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి.

బట్టలు ఉతకడం లాంటి పనులను పూర్తిగా ఒంగిపోయి చేయకూడదు. పొట్ట మీద బరువు పడటం వల్ల, ఈ భంగిమ గర్భిణికి శ్రమ కలిగిస్తుంది. సయాటిక్ నెర్వ్ మీద ఒత్తిడి పెరుగుతుంది.

ఎత్తు ఎక్కడం, అది కూడా ఏదైనా బరువైన వస్తువును పట్టుకుని ఎక్కడం ఏమంత క్షేమం కాదు. గర్భంతో ఉన్నప్పుడు శరీర సమతుల్యత భిన్నంగా ఉంటుంది. కాబట్టి త్వరగా అదుపు తప్పే ప్రమాదం ఉంది.



ఈ సమయంలో పెంపుడు జంతువుల వ్యర్థాలు శుభ్రం చేయడం కూడా మంచిది కాదు. వాటిలోని బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లకు దారితీసి.. కడుపులోని బిడ్డ ఆరోగ్యాన్ని ప్రభావితం చేయవచ్చు.

# పరగడుపున వెల్లుల్లి తింటే ఇన్ని ప్రయోజనాలు ఉన్నాయా ?



వెల్లుల్లి సహజమైన యాంటీబయాటిక్. ఎన్నో రకాలైన ఇన్ఫెక్షన్లను దూరం చేస్తుంది. అందులోనూ, పరగడుపునే తినడం వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని చెబుతున్నారు ఆయుర్వేద నిపుణులు.

- కడుపులోని హానికర బ్యాక్టీరియాను నాశనం చేస్తుంది.
- నాడీ సంబంధమైన సమస్యల నుంచి ఉపశమనం అందిస్తుంది.
- రక్తాన్ని శుద్ధి చేస్తుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.
- రోగ నిరోధక శక్తిని పెంచి వివిధ రకాల వ్యాధులను ఎదుర్కొనే బలాన్ని ఇస్తుంది.
- రక్తపోటు అదుపు తప్పకుండా చేస్తుంది.
- అజీర్తిని నివారించి, జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది.
- కాలేయం, మూత్రాశయం మరింత సమర్థంగా పనిచేస్తాయి.
- ఒంట్లో పేరుకుపోయిన మలినాలను దూరం చేస్తుంది.
- రక్తప్రసారాన్ని మెరుగుపరిచి, గుండెకు బలాన్ని అందిస్తుంది.

# అధిక బరువుతో బాధపడుతున్నారా..

## అయితే ఈ డైట్ ఫాలో అవండి..

అధిక బరువు.. చాలామందిని బాధపెడుతున్న సమస్య. సీట్లోంచి కదలనివ్వని నిర్లిప్త జీవనశైలికి తోడు, పోషక విలువల్లేని జంక్ ఫుడ్ కారణంగా.. వయసుతో సంబంధం లేకుండా వేధిస్తున్నది. ఊబకాయాన్ని వదిలించుకునేందుకు ఇంటర్నెట్‌లో చాలా ఉపాయాలే కనిపిస్తాయి. వాటిలో ఒకటి 'మార్నింగ్ బనానా డైట్'. ఉదయం పూట అల్పాహారానికి బదులు అరటిపళ్లు తినడమే ఈ డైట్ ప్రత్యేకత. జపాన్‌కు చెందిన సుమికో అనే ఆరోగ్య నిపుణురాలు రూపొందించిన ఆహార విధానమిది.



ఈ డైట్ ప్రకారం, ఉదయం పూట కడుపు కాస్త నిండుగా అనిపించేంత వరకు అరటిపండ్లు తినాలి. ఈ డైట్ పుణ్యమాని సుమికో భర్త ఏకంగా 17 కిలోలు తగ్గారట. రాత్రి ఎనిమిది గంటల తర్వాత ఏమీ తినకపోవడం%ొ% పాల పదార్థాలు, మిఠాయిలు, కెఫిన్, మద్యం దూరంగా ఉంచడం.. తదితర జాగ్రత్తలు కూడా తీసుకోవాలి. రోజూ తాజా పండ్లు, కూరగాయలు, సిరి ధాన్యాలు ఆరగించాలి. కాకపోతే, బనానా డైట్ విషయంలో ఓ నిర్ణయం తీసుకునే ముందు వైద్యులను సంప్రదించడం మంచిది.

# కొత్తగా జిమ్‌కు వెళ్తున్నారా.. ఆహారంలో ఈ మార్పులు చేసుకోవాల్సిందే!

కొత్త ఏడాది నుంచి జిమ్‌కు వెళ్లాలని తీర్మానించుకునేవారి సంఖ్య ఎక్కువే ఉంటుంది. ఇలాంటివారు ఆహారంలో ఎలాంటి మార్పులు చేసుకోవాలి?

జిమ్‌కు వెళ్లడం ద్వారా శరీరానికి మంచి వ్యాయామం అందించవచ్చు. చాలామంది ఈ సమయంలో కఠినమైన డైటింగ్ పాటిస్తారు. దీనికంటే, సమతుల ఆహారం తీసుకోవడమే మేలు. ప్రాసెస్డ్ ఫుడ్స్, మైదా, నూనెలు, డీప్ ఫ్రైలు మానేయాలి. కొందరు రాత్రిపూట సలాడ్స్ లాంటివి తింటారు. ఖాళీ కడుపుతో పడుకొనేవారూ ఉంటారు.

ఇది మంచిది కాదు. ప్రతీ భోజనంలో ప్రొటీన్ ఉండేలా చూసుకోవాలి. క్యారెట్, కీరా ముక్కలు కలిపిన శనగలు, అలసందలు తీసుకోవచ్చు. సలాడ్, సూప్‌లో పనీర్ ముక్కలు, సోయా లాంటివి వేసుకోవచ్చు. తక్కువ తిన్నా సరే, ప్రొటీన్ తప్పకుండా ఉండాలి. జిమ్ చేసేప్పుడు తీవ్రంగా చెమట పడుతుంది. అందుకే నీళ్లు ఎక్కువ తాగాలి. కసరత్తు చేశాక, సహజంగానే ఆకలి అధికం అవుతుంది. ఆ సమయంలో శరీరానికి తగినంత ఆహారం ఇవ్వాలి.

బ్రేక్‌ఫాస్ట్‌లో పీచు పదార్థాలు, ప్రొటీన్లు తప్పక ఉండాలి.

జిమ్ చేసిన 45 నిమిషాలలోపు ప్రొటీన్ తీసుకోవాలి. అందుకోసం ఎగ్‌వైట్స్, ప్రొటీన్ పొడి కలిపిన నీళ్లు, మొలకల్లాంటివి సరిపోతాయి. వ్యాయామం చేసేప్పుడు మరీ అలసటగా అనిపిస్తే.. పండ్లు, బాదం, కిస్‌మిస్‌లాంటివి తిని



జిమ్‌కు వెళ్లొచ్చు. క్యారెట్ జ్యూస్ లాంటివీ తాగొచ్చు. వ్యాయామం మధ్యలో నీళ్లు తాగుతూ ఉండాలి. నిమ్మకాయ నీళ్లు, జీరా పానీ లాంటివి ప్రయత్నించొచ్చు. మల్టీగ్రెయిన్ బ్రెడ్ –పీనట్ బటర్, చికెన్ సూప్ ఈ సమయంలో శరీరానికి మేలు చేస్తాయి. వారంలో మూడుసార్లయినా ఆకుకూరలు తినాలి. ఈ సమయంలో ఆహారం పట్ల శ్రద్ధ తీసుకోవడం వల్ల చక్కటి ఫలితాలు ఉంటాయి.

# మెరుగైన ఆరోగ్యం కోసం ఏ ఆహారం తీసుకోవాలంటే..!

న్యూఢిల్లీ : ఆరోగ్యం మెరుగుపడేందుకు, జీవన శైలి వ్యాధుల ముప్పు నుంచి తప్పించుకునేందుకు సమతులాహారం తప్పనిసరిగా తీసుకోవాలని పోషకాహార నిపుణలు సూచిస్తున్నారు. నూతన ఏడాదిలో మీ ఆహారపు అలవాట్లు, జీవనశైలిని మార్చుకునేందుకు ఇదే సరైన సమయం. ఆరోగ్యకర జీవనశైలిని అలవరుచుకోవడం న్యూ ఇయర్ రిజల్యూషన్‌గా ఎంచుకోవచ్చు.

మెరుగైన ఆరోగ్యం కోసం పోషకాహార నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు. రోజువారీ ఆహారంలో భాగంగా పండ్లు, కూరగాయలు, ప్రొటీన్స్, పప్పు ధాన్యాలు, ఆరోగ్యకర కొవ్వులు తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన అత్యవసర పోషకాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఆహారం ద్వారా సమకూరుతాయి. అయితే ఏది తీసుకున్నా



సమతులాహారం మితాహారం తగినంత నీరు తీసుకోవాలి మొక్కల ఆధారిత ప్రొటీన్స్

తీపి పదార్థాలకు చెక్ ఆరోగ్యకర కొవ్వులు మనసుపెట్టి తినడం సోడియం వాడకం తగ్గించాలి

మితాహారంతో పాటు ఇంట్లో తయారుచేసిన ఆహారాన్నే తీసుకోవాలని, ప్రాసెస్డ్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక మెరుగైన ఆరోగ్యం కోసం ఈ సూచనలు పాటించాలని పేర్కొంటున్నారు.

# ఈ వింటర్ సూపర్ ఫుడ్స్‌తో మెరుగైన ఆరోగ్యం సొంతం

చలికాలంలో జలుబు, దగ్గు, జ్వరం వంటి వైరల్ ఇన్ఫెక్షన్లు ప్రబలుతుంటాయి. అయితే ఆరోగ్యకరమైన ఆహారంతో వీటి బారిన పడకుండా ఇమ్యూనిటీని పెంచుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వింటర్ సూపర్ ఫుడ్స్‌తో శరీరాన్ని వేడిగా ఉంచుకోవడంతో పాటు ఆరోగ్యాన్నీ పరిరక్షించుకోవచ్చు.

ఎర్ర ముల్లంగిగా పిలిచే టర్నిప్స్ ఈ కాలంలో ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వింటర గేమ్ ఛేంజర్‌గా ఎర్ర ముల్లింగిని చెబుతుంటారు. ఈ దుంపలు విటమిన్ సీ, విటమిన్ కేతో మన రోగ నిరోధక వ్యవస్ధను బలోపేతం చేయడంతో పాటు ఐరన్ లోపాన్ని అధిగమించేందుకు చక్కగా పనిచేస్తాయి. ఇక స్వీట్ పొటాటో, బాదం వింటర్‌లో ఆరోగ్యానికి మేలు చేస్తాయి. బాదంలో మెదడు పనితీరును మెరుగుపరిచే పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇంకా ఒమెగా 3 పవర్‌హౌస్‌గా పేరొందిన ఫ్లాక్స్ సీడ్స్, వాల్‌నట్స్, చియా సీడ్స్ వంటి



గింజల్లో విటమిన్ ఈ, జింక్ వంటి సూక్ష్మ పోషకాలు అధికంగా ఉంటాయి. ఇక మాంసాహారులు ఈ సీజన్‌లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లతో పాటు క్యాల్షియం, ఫాస్పరస్, విటమిన్లు, మినరల్స్, జింక్ లభించే ఫిష్‌ను తీసుకోవచ్చు.

# నర్సంపేటలో ప్రైవేట్ స్కూల్ బస్సులపై ఆర్టీఏ కొరడా..!

●నిబంధనలు పాటించని బస్సులపై వేటు.. ●మొత్తం తొమ్మిది వాహనాలపై చర్యలు




ప్రైవేటు పాఠశాలల వాహనాలను తనిఖీ చేస్తున్న అధికారులు

నర్సంపేట, నేటిధాత్రి:
నర్సంపేట పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల బస్సులపై ఆర్టీఏ, స్థానిక పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఉదయం 9గంటలకు మొదలైన తనిఖీలు 12 వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ రోడ్ వైపున గల అక్షర, బిట్స్ పాఠశాల బస్సులను రోడ్డుపై ఆపేసి తనిఖీలు చేశారు. పలు బస్సులు నిబంధనలు పాటించడం లేదని గుర్తించారు. 40 మంది విద్యార్థులను తీసుకెళ్లాల్సిన బస్సుల్లో 52 మందిని తీసుకెళ్తున్నట్లు గుర్తించారు. మూడు బస్సులకు జరిమానా విధించారు. అనంతరం గీతాంజలి డీజీ పాఠశాలకు చేరుకుని అన్ని బస్సులను, మినీ బస్సులను తనిఖీ చేశారు. ఫైర్ ఎక్స్టింగ్ గీషర్ లు 2022లో ఫిల్ చేసినట్లు గుర్తించారు. 2024లో మళ్లీ రీఫిల్ చేయాల్సి ఉన్నప్పటికీ చేయలేదన్నారు. ప్రథమ చికిత్స కిట్లు సరైనవి లేనట్లు గుర్తించారు. ఈ క్రమంలో ఫిట్నెస్ లేని రెండు వాహనాలను స్టేషన్ కి తరలించారు. ఎల్లో ప్లేట్ లేని వాహనాలు సైతం విద్యార్థుల తరలింపులో వాడుతున్నట్లు గుర్తించారు. బస్సుల్లో అత్యవసర ద్వారాలు సరిగ్గా లేవని గుర్తించారు. అనంతరం డఫోడిల్స్ పాఠశాలలో సైతం బస్సులను తనిఖీ చేశారు. మొత్తంగా తొమ్మిది బస్సులపై చర్యలు తీసుకున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ నరేందర్, ఉదయ్ కుమార్ సహా నర్సంపేట సీఐ శ్రీనివాస్, ఎస్సై అరుణ్ సహా పలువురు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

**వాహనాలకు పాటించాల్సిన అర్హతలివే..!**

15 ఏండ్లు దాటిన బస్సుల్లో స్కూలు పిల్లలను తీసుకెళ్లకూడదు. ప్రైవేట్ పాఠశాలల బస్సులు తప్పనిసరిగా ఆర్టీవో కార్యాలయం నుండి ఫిట్నెస్ సర్టిఫికెట్ పొందాలి. ప్రతీ బస్సు యెల్లో రంగులో ఉండాలి. బస్సు ముందు వెనక స్కూల్ బస్సు అని, పాఠశాల పేరు, ఫోన్ నెంబర్ స్పష్టంగా రాసి ఉండాలి. బస్సుకు అత్యవసర కిటికి, నార్మల్ కిటికీలకు అడ్డంగా గ్రిల్స్ ఉండాలి. బస్సుల్లో తప్పనిసరిగా ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఉండాలి. అగ్ని మాపక యంత్రాలు రెండు ఉండాలి. సీట్ల సామర్థ్యం 40 కన్నా ఎక్కువ విద్యార్థులను తరలించకూడదు. విద్యార్థులు బస్సు ఎక్కేటప్పుడు వారి భద్రత కోసం అటెండర్ తప్పనిసరిగా ఉండాలి. దాదాపు 5ఏండ్ల అనుభవం కలిగిన డ్రైవర్స్ మాత్రమే బస్సును నడపాలి. అతనిపై ట్రాఫిక్, రోడ్డు ప్రమాదాల కేసులు వంటివి ఉండొద్దు. అతను యూనిఫాం, నేమ్ ప్లేట్ ధరించి ఉండాలి.

**నిబంధనలు పాటించని బస్సులపై వేటు..**



నర్సంపేట పట్టణంలో వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్న రవాణా శాఖ, పోలీస్ శాఖ అధికారులు

ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా నడుపుతున్న ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 9 వాహనాలపై చర్యలు తీసుకుంటున్నట్లు రవాణా శాఖ అధికారులు,అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ నరేందర్, ఉదయ్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పరిమితిని మించి విద్యార్థులను తరలిస్తున్నారని తెలిపారు. వాహనాలలో ప్రథమ చికిత్స కిట్లు సరైనవి లేవని చెప్పారు. ఫైర్ ఎక్స్టింగ్ గీషర్ లు 2022లో ఫిల్ చేసినట్లు గుర్తించారు. 2024లో మళ్లీ రీఫిల్ చేయాల్సి ఉన్నప్పటికీ చేయలేదన్నారు. ఎల్లో ప్లేట్ లేని వాహనాలు సైతం విద్యార్థుల తరలింపులో వాడుతున్నట్లు గుర్తించామని రవాణా శాఖ అధికారులు తెలిపారు.

# గుంతలమయమైన ప్రధాన కూడళ్లు



●పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న ప్రజలు
●అధికారుల స్పందన తీరుపై ప్రజల విమర్శలు







పరకాల,నేటిధాత్రి
పరకాల పట్టణంలోని ప్రధాన కూడళ్లు గుంతలమయంగా మారి వాహనదారులకు నిత్యం ఇబ్బందులు కలిగిస్తున్నాయి.పట్టణంలోని హుజురాబాద్ రోడ్డులోని మాదారం పోచమ్మ దేవాలయం సమీపంలోని పాత ఏటీఎం వద్ద,బస్టాండ్ కూడలి వంటి అత్యంత రద్దీ ప్రాంతాల్లో రహదారులు పూర్తిగా దెబ్బతిని భారీ గుంతలు ఏర్పడ్డాయి.ఇటీవల కురుస్తున్న వర్షాలకు గుంతలు నీటితో నిండిపోవడంతో వాటి లోతు కనిపించక ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణించే ఈ రహదారులపై వాహనాలు నెమ్మదిగా ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది.ఒకదానినొకటి తప్పించుకునే క్రమంలో ప్రమాదాలు జరిగే అవకాశం పెరిగిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వర్షం కురిసిన ప్రతిసారి ఈ ప్రాంతం మరింత ప్రమాదకరంగా మారుతోందని చెబుతున్నారు.ఈ సమస్యపై గతంలో పలు పత్రికల్లో కథనాలు ప్రచురితమైనప్పటికీ సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధుల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన కనిపించలేదని స్థానికులు విమర్శిస్తున్నారు.ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న ఈ గుంతలను వెంటనే పూడ్చి రహదారులను మరమ్మతు చేయాలని,ప్రమాదాలు చోటుచేసుకునే ముందే శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.వర్షాకాలంలో ప్రమాదాల ముప్పు మరింత పెరిగే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు చేపట్టి ప్రజలకు సురక్షితమైన రాకపోకలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

**వర్షం వస్తే ఏది గుంతో.. ఏది రోడ్డో అర్థం కావడం లేదు**

పరకాల పట్టణంలోని ప్రధాన రహదారులపై వర్షం కురిసిన ప్రతిసారి ఇబ్బంది పడుతూ ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంటోంది.రోడ్లపై ఏర్పడిన గుంతల్లో వర్షపు నీరు నిల్వ ఉండటంతో ఏది గుంతో,ఏది రోడ్డో గుర్తించడం కష్టంగా మారింది.ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యను గతంలో పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం చూపడంలో నిర్లక్ష్యం కొనసాగుతోంది.ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందస్తుగా గుంతలను పూడ్చి రహదారులను మరమ్మతు చేయాలని,ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని వర్షాకాలంలో మరిన్ని ప్రమాదాలు జరగకుండా అధికారులు వెంటనే స్పందించి ప్రధాన రహదారులకు శాశ్వత మరమ్మతులు చేపట్టాలి




-సీపీఎం పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్

# హోటళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

డెస్క్, నేటిధాత్రి:
కుళ్లిన ఆహార పదార్థాలు, బొద్దింకలు, చెత్తాచెదారం నిండిన కిచెన్‌లు, కాలం చెల్లిన ఆహార పదార్థాలు... ఇలా ఒక్కటేమిటి, అన్నీ కంపే. ఇటీవలి కాలంలో తెలంగాణ రాజధాని ఘనత వహించిన హైదరాబాద్‌లో వరుస దాడుల్లో మన హోటళ్ల బండారం బయటపడింది. ఆకలితో నకనకలాడుతున్న వారంతా ఆవురావురుమని తింటున్న ఆహార పదార్థాలు కుళ్లిన, కాలం చెల్లిన పదార్థాలతో తయారు చేస్తున్నారని అధికారులు బయటపెట్టారు. ఎంతో నమ్మకంతో హోటల్‌కు వెళ్లిన వారికి ఇలాంటి తిండి పెడుతూ కోట్లు వెనకేసుకుంటున్న హోటళ్లను మూసేయాల్సిందే. వారిని వెనక ఉండి నడిపిస్తున్న రాజకీయ నాయకుల భరతం పట్టాల్సిందే. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వారిని అస్సలు వదలకూడదు. ఎందుకంటే వీరు వండివారుస్తున్న తిండి వల్ల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. కొత్త కొత్త జబ్బులు కొని తెచ్చుకుంటున్నారు. ఇవన్నీ గుర్తించి ఇలాంటి హోటల్ యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటే తప్ప హైదరాబాద్ పరువు కాపాడుకోలేం.

ఇటీవల నగరంలో వరుసగా ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేసి వందల కేసులు నమోదు చేశారు. ప్రఖ్యాత హోటళ్లలోనే కంపుకొట్టేలా కిచెన్‌లు ఉంటున్నాయి. కుళ్లిన మాంసాన్ని ఫ్రీజర్‌లో పెట్టి వండి మన ముఖాన పడేస్తున్నారు. ఇకపోతే మేక మాంసంలో ఎద్దు మాంసం కలిపి అమ్ముతున్న వారు హోటళ్లకు కూడా దానిని సరఫరా చేస్తున్నారు. ఇవన్నీ చూస్తుంటే హైదరాబాద్ హోటళ్లు అంటేనే భయమేసేలా దారుణమైన పరిస్థితి తయారైంది. కొంతకాలం పాటు ఎవ్వరూ కూడా హోటళ్లకు వెళ్లకుండా ఉంటే వారు దారికొచ్చేలా ఉన్నారు.

ప్రపంచంలో హైదరాబాద్‌కు ఎంతో పేరుంది. పర్యాటక రంగంలో ప్రపంచంలో మంచి స్థానం సంపాదించుకుంది. అంతర్జాతీయ పెట్టుబడులన్నీ హైదరాబాద్‌లోనే పెడుతున్నారు. ఐటీ రంగంలో బాగా విస్తరించింది. అనేక అంతర్జాతీయ కంపెనీలు ఇక్కడ ఉన్నాయి. దీంతో దేశవిదేశాల నుంచి అనేకమంది రోజూ హైదరాబాద్ సందర్శనకు వస్తుంటారు. ఇలాంటి ప్రతిష్ఠ ఉన్న భాగ్యనగరం కాస్తా మసకబారిపోతోంది.



నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లు ఇలా కుళ్లిన, కాలం చెల్లిన ఆహార పదార్థాలను వండిపెడితే వారి ఆరోగ్యం ఏమవుతుంది? మనం తినే ఆహారం పరిస్థితి దారుణంగా ఉందన్న నిజాలు దాడులతో తెలిసింది.

ఇటీవలి కాలంలో వరుసగా ఆహార భద్రతా అధికారులు జరిపిన మెరుపు దాడుల్లో వెలుగుచూసిన దృశ్యాలు చూస్తుంటే, మనం తింటున్నది ఆహారమా లేక విషమా అనే భయం కలుగుతోంది. ఒకవైపు పర్యాటక భాగస్వామ్యాల గురించి చర్చలు జరుపుకుంటూనే, మరోవైపు మన నగరంలోని కనీస పరిశుభ్రతను కూడా కాపాడుకోలేకపోతున్నాం. ప్రజలు కూడా తమ పరిసరాలను కాపాడుకోవడం లేదు. నగరాన్ని చెత్తతో నింపి నరకకూపంగా మార్చేస్తున్నారు. ఇది ఎలాంటి అభివృద్ధో ప్రజలు ఆలోచించాలి. ట్రాఫిక్ జామ్‌లు, వరదలు వస్తే నాలాలు పొంగడం, రోడ్లు చెరువులను తలపించడం, ఎక్కడ పడితే అక్కడ చెత్తకుప్పలు కనిపించడం దారుణం కాక మరొకటి కాదు. ఇలాంటి దుర్భర పరిస్థితులు మంచివా అన్నది ప్రజలు కూడా ఆలోచించాలి.

ఇది ఖచ్చితంగా మన నగరాన్ని మనమే చేజేతులా నాశనం చేసుకుంటున్నామని గుర్తించాలి. హైదరాబాద్ నగరం గ్లోబల్ వేదికగా మారుతున్న వేళ ప్రజలుగా మనమంతా ఎలా ఉండాలో తెలుసుకోవాలి. అందమైన ఆకాశహర్మ్యాలు ఉంటే సరిపోదు. ఇక్కడికి వచ్చే పర్యాటకులు హైదరాబాద్ అందాలను చూసి మురిసిపోవాల్సిందే. అలాగే పరిశుభ్రత కూడా ఇక్కడ ముఖ్యం. అలాగే ఇక్కడ దొరికే తిండి మంచిదనే భరోసా ఉండాలి. సామాన్యుడు కడుపునిండా భోజనం చేసి ఆరోగ్యంగా బయటకు వస్తాడనే భరోసా కల్పించడం పాలకుల ప్రాథమిక బాధ్యత.

కానీ నేడు పరిస్థితి దానికి విరుద్ధంగా ఉంది. అధికారులు దాడులు చేసిన ప్రతిసారీ గడువు ముగిసిన నిల్వలు, కుళ్లిన మాంసం, అపరిశుభ్రమైన వంటశాలలు, ఎలుకలు, బొద్దింకల స్వైరవిహారం దర్శనమిస్తున్నాయి. ఇదంతా ఒకేరోజులో పుట్టుకొచ్చిన సమస్యలు కావు. సంవత్సరాల తరబడి వ్యవస్థలో పెనవేసుకుపోయిన అవినీతికి, అధికారుల నిర్లక్ష్యానికి, యజమానుల కాసుల కక్కుర్తికి నిదర్శనం. అధికారులు తనిఖీలు చేసి, ఏదో నామమాత్రపు జరిమానాలు విధించి, హోటల్ యజమానిని వదిలేయడం వల్లే ఈ ఉపద్రవం కొనసాగుతోందని గుర్తించాలి.

హోటళ్లలో అపరిశుభ్రత, కాలం చెల్లిన పదార్థాలను వాడితే కఠిన చర్యలు ఉండాలి. అవసరమైతే ఆ హోటళ్లను మూసేయాలి. భారీ జరిమానాలు విధించాలి. హోటల్ నిర్వహణలో నిబంధనలు పాటించకపోతే, అది ప్రజారోగ్యంతో చెలగాటంగానే చూడాలి. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న నేరంగా పరిగణించి, అందుకు తగ్గట్లుగా కఠిన చర్యలు తీసుకోవాలి. ఆయా హోటళ్ల యజమానులను రక్షించే రాజకీయ దగుల్బాజీలను కూడా పట్టుకోవాలి.

దాడులు జరిగినప్పుడు కొన్ని రోజులు హడావుడి చేయడం, ఆ తర్వాత మళ్లీ మామూలే అనిపించడం వల్లనే ఈ వ్యాపారస్తుల్లో ఏమాత్రం భయం ఉండటం లేదు. నిజానికి, మన నగరం ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా ఎదగాలంటే హోటల్ పరిశ్రమలో కఠినమైన ఫుడ్ సేఫ్టీ ఆడిట్ విధానాన్ని తీసుకురావాలి. నిబంధనలు అతిక్రమించిన హోటల్ లైసెన్స్‌ను శాశ్వతంగా రద్దు చేయాలి. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటారన్న భయం కల్పించాలి. అప్పుడే మన హోటల్ వ్యవస్థ బాగుపడుతుంది. లేకుంటే ఇలాగే కుళ్లిన ఆహార పదార్థాలతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటం తప్పదు.

# పశ్చిమాసియాలో దారికొస్తున్న పరిస్థితి

**చమురు ఉత్పత్తి పెంచాలని ఒపెక్ ప్లస్ దేశాల నిర్ణయం**



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గిన నేపథ్యంలో ముడి చమురు ఉత్పత్తి పెంచాలని ఒపెక్ ప్లస్ కూటమికి చెందిన ఏడు దేశాలు నిర్ణయం తీసుకున్నాయి. ఒపెక్ ప్లస్‌కు చెందిన సౌదీ అరేబియా, రష్యా, ఇరాక్, కువైట్, కజకిస్థాన్, అల్జీరియా, ఒమన్ దేశాలు ఆగస్టు నుంచి రోజుకు 5,48,000 బ్యారెళ్ల అదనపు చమురు ఉత్పత్తి చేయడానికి అంగీకరించాయి. ఒపెక్ కూటమి నెలవారీ ఆయిల్ ఉత్పత్తిని పెంచడం ఇది వరుసగా ఐదోసారి. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలను స్థిరంగా ఉంచే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆయిల్ ఉత్పత్తిని పెంచడం ద్వారా అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు కొరత లేకుండా చూస్తూనే ధరలు మరీ పడిపోకుండా సమతుల్యతను కాపాడాలని ఒపెక్ భావిస్తోంది. గ్లోబల్ మార్కెట్‌లో చమురు ధరల్లో వచ్చే మార్పులు ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు, ద్రవ్యోల్బణంపై నేరుగా ప్రభావం చూపుతాయి. గత మార్చి నెలలో బ్యారెల్ క్రూడ్ ఆయిల్ ధర 120 డాలర్ల వరకు చేరింది. ఇప్పుడు పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గడంతో ధరలు మళ్లీ పాత స్థితికి చేరుకున్నాయి. ప్రస్తుతం బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర 72 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఒపెక్ ప్లస్ దేశాల అదనపు ఆయిల్ ఉత్పత్తి వల్ల భారత్ వంటి చమురు దిగుమతులపై అధికంగా ఆధారపడే దేశాలకు కొంత ఉపశమనం లభించనుంది. దేశంలో చమురు ధరలు మరింత తగ్గే అవకాశం ఉంది.

# బెంగాల్‌లో మూడు రాజ్యసభ స్థానాలకు నోటిఫికేషన్

**24న ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదల**




కోల్‌కతా, నేటిధాత్రి:
పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీల రాజీనామాలతో మూడు రాజ్యసభ స్థానాలకు ఖాళీలు ఏర్పడిన సంగతి తెలిసిందే. ఎంపీలు సుఖేందు శేఖర్ రాయ్, సుస్మితా దేవ్, ప్రకాష్ చిక్ బరాయిక్ రాజీనామాలతో ఈ ఖాళీలు ఏర్పడ్డాయి. భారత ఎన్నికల సంఘం ఈ మూడు రాజ్యసభ స్థానాలకు సంబంధించి ఉప ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. జూలై 24వ తేదీన మూడు స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపింది. జూలై 7వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు వెల్లడించింది. నామినేషన్ల సమర్పణకు జూలై 14 చివరి తేదీ అని పేర్కొంది. ఎన్నికల సంఘం మూడు ఖాళీలను విడివిడిగా పరిగణిస్తూ ప్రత్యేకంగా నోటిఫికేషన్లు జారీ చేసి పోలింగ్ నిర్వహించనుంది. జూలై 24వ తేదీన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. బ్యాలెట్ పేపర్‌పై ఓటు వేయడానికి రిటర్నింగ్ అధికారి ఇచ్చే ప్రత్యేక ఊదా రంగు పెన్ను మాత్రమే వాడాలని, ఇతర పెన్నులు వాడితే ఓటు రద్దవుతుందని ఎన్నికల సంఘం తెలిపింది. ఇక అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. ఓట్ల లెక్కింపు పూర్తయిన వెంటనే ఫలితాలు వెల్లడించనున్నారు.

# పీవోకేలో మళ్లీ నిరసనలు




శ్రీనగర్, నేటిధాత్రి:
పాకిస్థాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో నిరసనలు రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతున్నాయి. తాజా కాల్పుల్లో ఒకరు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఆందోళనకారులను అణిచివేసేందుకు పాక్ కఠినంగా వ్యవహరిస్తోంది. తమ డిమాండ్లను నెరవేర్చకపోతే జూలై 9న ఫైనల్ యాక్షన్‌ను ప్రారంభిస్తామని జమ్మూ కశ్మీర్ జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ (జేఏఏసీ) పాక్ ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చింది. తమ నిరసనల్లో భాగం కావాలని పీవోకే ప్రజలు, ప్రవాస కశ్మీరీలకు పిలుపునిచ్చింది. ఆ రోజున పీవోకేలో పర్యటించాలని ఇస్లామిక్ కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఓఐసీ), ఐరాస ప్రతినిధులు, అంతర్జాతీయ మీడియా, మానవహక్కుల సంఘాలను ఆహ్వానించింది. ఆ డెడ్‌లైన్ గడువు వరకు సంయమనంతో వ్యవహరించాలని తన మద్దతుదారులను కోరింది. పాక్ ప్రభుత్వ అణచివేతలు, పౌరుల హత్యలను అంతర్జాతీయ సమాజం గమనించాలని జేఏఏసీ అభ్యర్థించింది. నిరసనల్లో భాగంగా ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పించింది. సమాచార వ్యవస్థను పునరుద్ధరించాలని, ఆహారం, మందుల సరఫరాను అడ్డుకోవద్దని, నిర్బంధంలో ఉన్న తమ నాయకులను విడుదల చేయాలని, 38 పాయింట్ల ఒప్పందాన్ని అమలు చేయాలని జేఏఏసీ డిమాండ్ చేస్తోంది. ప్రజల డిమాండ్లకు తూటాలతో స్పందిస్తే తమకు ఇతర మార్గాలు కూడా ఉన్నాయని పాక్ ప్రభుత్వాన్ని మరోసారి హెచ్చరించింది.

కాగా, జేఏఏసీ నేత సర్దార్ అమన్ ఖాన్ మాట్లాడినట్లు ఉన్న ఓ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. "మాకు భారత్ సహాయం కావాలి. ఆహార పదార్థాలు, నిత్యావసరాల కొరత ఉంది. మానవతా సాయం అందించండి" అని ఆయన కోరినట్టుగా ఆ వీడియోలో ఉండటం గమనార్హం. నిరసనలను కఠినంగా అణచివేస్తున్న పాక్ ఆర్థిక దిగ్బంధనాన్ని విధించిందని అందులో ఆరోపించారు. పరిస్థితులు మరింత దిగజారితే పౌరులు భారత్‌కు వచ్చేందుకు వీలుగా నియంత్రణ రేఖ వెంట సరిహద్దును తెరవాలని అమన్ ఖాన్ విజ్ఞప్తి చేశారు. గత కొన్నిరోజులుగా పీవోకేలో పాక్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆందోళనలకు మద్దతు ఇస్తున్న జేఏఏసీని పాక్ ప్రభుత్వం ఉగ్రవాద వ్యతిరేక చట్టం కింద నిషేధించింది. ఈ కమిటీకి చెందిన 600 మంది నాయకులు, కార్యకర్తలను భద్రతా బలగాలు అరెస్టు చేశాయి. నిరసనకారులను అణచివేయడానికి పీవోకేలోకి వెళ్తున్న నిత్యావసర సరుకులు, ఆహార పదార్థాలు, అత్యవసర మందులను ప్రభుత్వం అడ్డుకుంది.

# శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి

**ఘనంగా నివాళులర్పించిన ప్రధాని మోదీ**

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఘనంగా నివాళులర్పించారు. దేశ సమైక్యత కోసం ఆయన చేసిన త్యాగం, ప్రజాసేవ పట్ల చూపిన అంకితభావం తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆయన జీవితం "ధైర్యానికి, మాతృభూమి పట్ల అచంచలమైన నిబద్ధతకు కాలాతీత ఉదాహరణ" అని కొనియాడారు. ప్రధాని మోదీ తన బ్లాగ్‌లో శ్యామా ప్రసాద్ ముఖర్జీ జీవిత విశేషాలను ప్రస్తావించారు. శ్యామా ప్రసాద్ సంపన్న కుటుంబంలో జన్మించినప్పటికీ, దేశసేవనే జీవిత లక్ష్యంగా ఎంచుకున్నారని చెప్పారు. వలస పాలన, విభజన రాజకీయాలు, సామాజిక సవాళ్లు వంటి అంశాలపై ఆయన రాజీపడకుండా పోరాడారని గుర్తు చేశారు. దేశ సమైక్యతే శ్యామా ప్రసాద్ ముఖర్జీ ప్రజాజీవితానికి మూలసూత్రమని ప్రధాని అన్నారు. దేశ విభజన సమయంలో పశ్చిమ బెంగాల్ భారతదేశంలోనే కొనసాగడంలో ఆయన కీలక పాత్ర పోషించారని, అనంతరం జమ్మూ కశ్మీర్ సంపూర్ణ విలీనానికి కృషి చేస్తూ నిర్బంధంలోనే ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 370, 35ఏలను 2019లో తమ ప్రభుత్వం రద్దు చేసిందని, అది శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు నిజమైన నివాళి అని ప్రధాని మోదీ అభివర్ణించారు. అలాగే కలకత్తా విశ్వవిద్యాలయానికి అత్యంత పిన్న వయసులో వైస్ ఛాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టిన శ్యామా ప్రసాద్ పరిశోధన, గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. స్వతంత్ర భారత తొలి పరిశ్రమల మంత్రి అయిన శ్యామా ప్రసాద్ ముఖర్జీ, దామోదర్ వ్యాలీ కార్పొరేషన్, సింద్రి ఎరువుల కర్మాగారం వంటి కీలక ప్రాజెక్టులకు పునాది వేశారని ప్రధాని గుర్తు చేశారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

కొడిమ్యాల, నేటిధాత్రి:
జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో సోమవారం రోజున ఫిర్యాదుదారుడు పోకల భూమయ్య, తండ్రి మల్లయ్య, వయస్సు.60 సంవత్సరాలు, కులం.వైశ్య, నివాసం బావుసాయిపేట గ్రామం, కొనరావుపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా అనునతడు పోలీస్ స్టేషన్‌కు వచ్చి లిఖితపూర్వక ఫిర్యాదు చేసినది ఏమనగా, తన కుమారుడు పోకల మధుకర్, వయస్సు.30 సంవత్సరాలు, కులం.వైశ్య, తన స్నేహితుడు యశోద అనిల్, తండ్రి మల్లేశం, వయస్సు.28 సంవత్సరాలు, కులం.వడ్రంగి, నివాసం బావుసాయిపేట గ్రామం ఇద్దరు కలిసి కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారి దర్శనానికి వెళ్లి, దర్శనం ముగించుకొని టీవీఎస్ జూపిటర్ ద్విచక్ర వాహనం నెం. TG-23A-0939 పై స్వగ్రామానికి తిరిగి వస్తుండగా, అప్పారావుపేట గ్రామ శివారులోని ఆర్ ఎ బి బ్రిడ్జి సమీపానికి చేరుకున్న సమయంలో, వెనుక నుండి టవేరా వాహనం నెం. AP-28-AX-7578 ను దాని డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడుపుకుంటూ వచ్చి టీవీఎస్ జూపిటర్ వాహనాన్ని వెనుక నుండి ఢీకొట్టాడు.దీని వల్ల జూపిటర్ వాహనంపై వెనుక కూర్చున్న పోకల మధుకర్ వాహనం పై నుండి ఎగిరిపడి బ్రిడ్జిపై పడడంతో, అతని తల, ఛాతీ, చెవి, ముక్కుకు తీవ్ర రక్తగాయాలు కావడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. మృతుడు ఇంకా వివాహం చేసుకోలేదని ఫిర్యాదుదారు పేర్కొన్నాడు.



తరువాత టవేరా వాహనాన్ని నడిపిన డ్రైవర్ జీకూరు తిరుపతి, తండ్రి నర్సయ్య, నివాసం సిద్ధిపేట పట్టణంకు చెందినవాడని తెలిసినదని, అతను వాహనాన్ని అతివేగంగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడపడం వల్లనే ఈ ప్రమాదం జరిగి తన కుమారుడు మృతి చెందాడని, కావున అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారు కోరాడు. ఫిర్యాదు స్వీకరించిన ఎ. నరేష్ కుమార్, సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కొడిమ్యాల పోలీస్ స్టేషన్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999